
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 30, సెప్టెంబర్ 2024







## కృష్ణా-గుంటూరు జిల్లాల

# పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఓటర్లుగా

## నమోదుకు అవకాశం...

**సూచనలు :** ★ ఓటరుగా నమోదు చేసుకోవడానికి 1.11.2011 నాటికి పట్ట భద్రులై ఉండవలెను. ★ ఫామ్ - 18 ను భర్తీ చేసి ఇవ్వవలెను. ★ దరఖాస్తుతో పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలో నివాస ధ్రువ పత్రాన్ని ఆధార్/ఓటరు/రేషన్ కార్డ్/పాన్ కార్డు ఇతర గుర్తింపు కార్డు నకల కాపీలు జతపరచవలెను. ★ విద్యార్హత ధృవీకరణ పత్ర నకలు కాపీపై గెజిటెడ్ హోదాగల ఆఫీసర్ సంతకం / నోటరీతో రెండు పాస్‌పోర్ట్ ఫోటోలు జతపరచవలెను. ★ ఆన్ లైన్ లో ఫామ్-18ను డౌన్లోడ్ చేసుకుని సంతకాలు చేసి విద్యార్హత గుర్తింపు పత్రాలతో ఓటు నమోదు చేసుకోవలెను. ★ **ఇంటర్ / ప్లస్ 2 తో కూడిన 3 ఏళ్ళ డిప్లొమా పూర్తిచేసిన వారు కూడా అర్హులు.** ★ **పాత ఓటర్లు కూడా మరల ఓటర్లుగా నమోదు చేసుకోవలెను.** ★ మరిన్ని వివరాలకు మండల పరిషత్, రెవిన్యూ, మున్సిపల్ నగరపాలక సంస్థ కార్యాలయాల్లో సంప్రదించగలరు.

*http://ceoaperms.apgov.in/mlc_registrationIERO/form18.aspx*

**30.9.2024 - 6.11.2024**



ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించండి...

పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థికి మద్దతు పలకండి

## మీ బోడేపూడి వెంకట సుబ్బారావు (బీఎస్ఆర్)

**మేనేజింగ్ డైరెక్టర్ - మహానాడు మీడియా**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 30, సెప్టెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## కన్నెగంటి రమాదేవి రూ.50 లక్షల విరాళం

వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఏఎల్ఈఏపీ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా) తరపున ఆ సంస్థ ప్రెసిడెంట్ కన్నెగంటి రమాదేవి రూ.50 లక్షల విరాళం అందించారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి ఆదివారం కన్నెగంటి రమాదేవి చెక్కు అందించారు.









# మంగళగిరిలో 'క్లీన్ అండ్ గ్రీన్'

- సొంతంగా కార్మికులను నియమించి గడ్డి తొలగింపునకు లోకేష్ చర్యలు
- మంత్రి చొరవ పట్ల స్థానికుల హర్షం

**మంగళగిరి, మహానాడు:** మంగళగిరి నియోజకవర్గాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ దృష్టి సారించారు. నియోజకవర్గాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సొంతంగా అయిదు గ్రాస్ కటింగ్ మిషన్లు కొనుగోలు చేయడంతో పాటు వాటిని వినియోగించి పిచ్చిమొక్కలు, గడ్డి తొలగించేందుకు ఐదుగురు కార్మికులను నియమించారు. వీరికి అవసరమైన జీతభత్యాలను నారా లోకేష్ సొంత నిధుల నుంచే వెచ్చిస్తున్నారు. ఒక్కో గ్రాస్ కటింగ్ మిషన్ కొనుగోలుకు రూ.18వేల వరకు ఖర్చు చేశారు. ఆదివారం ఉదయం నుంచే మంగళగిరి పట్టణంలోని పానకాల శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఘాట్ రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో యంత్రాల సాయంతో గడ్డిని, పిచ్చి మొక్కలను తొలగించారు. ఆయా పనులను టీడీపీ నాయకులు దగ్గరుండి పర్యవేక్షించారు. మంగళగిరి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మంత్రి నారా లోకేష్ చూపిస్తున్న చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జనంసాక్షి రిపోర్టర్ సంతోష్ నాయక్‌కు చెంప దెబ్బలు!

- చెట్టుకు కట్టేసి ప్రజాకోర్టులో శిక్షించిన ఐలాపుర్ గ్రామస్తులు
- అరాచకాలు భరించలేక ఈ చర్యని తెలిపిన బాధితులు



**సంగారెడ్డి, మహానాడు:** జనంసాక్షి రిపోర్టర్ సంతోష్ నాయక్ కు చెంప దెబ్బలు పడ్డాయి. అతని అరాచకాలు భరించలేక చెట్టుకు కట్టేసి ప్రజాకోర్టులో శిక్షించామని గ్రామస్తులు తెలిపారు. జర్నలిజం ముసుగులో కొంతమంది నకిలీ రిపోర్టర్ అవతారం ఎత్తి దోచుకుంటున్నారు. ఇటువంటి వారికి తగిన దేహశుద్ధి జరగాల్సిందేన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో ఇటీవల కొంత మందికి నకిలీ రిపోర్టర్లు పంచాయతీ కార్యదర్శులు, అధికారులను ఫోన్ చేసి బెదిరిస్తున్నారని పలువురు చెబుతున్నారు. వారికి కూడా నాయకులా శిక్షించేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు.


హైడ్రా పేరు చెప్పి ఓ వెంచర్ యజమానిని ఇద్దరు నకిలీ రిపోర్టర్లు ఫోన్‌లో బెదిరిస్తున్నారని, అలాగే, పెద్దపుర్ వెంచర్ వద్దకు వెళ్లి సెక్రటరీకి ఫోన్ చేసి, నువ్వు ఎక్కడా ఉన్నా రావాలని చెప్పినట్టు ఆ వెంచర్ సెక్యూరిటీ గార్డు తెలిపారు. వీరి తీసిన ఫోటోలు ఏ పత్రికలోనూ రావని, నకిలీ రిపోర్టర్లు గుంపులు గుంపులుగా వచ్చి వేధిస్తున్నారని ఐలాపుర్ గ్రామస్తులు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఓ గ్రూప్, పటాన్ చేరు లో ఓ గ్రూప్, లింగం పల్లి లో ఓ గ్రూప్, నర్సాపూర్ లో ఓ గ్రూప్ ... మొత్తం 13 మంది నకిలీ రిపోర్టర్లు ఉన్నారని, వీరంతా పోటీ పడి ఫొటోలు తీస్తుంటారని, అయితే, ఒకరో ఇద్దరివో పేపర్లలో వస్తుంటాయని, మిగతా వారివి రావని వారు చెబుతున్నారు. ఇటువంటి నకిలీ రిపోర్టర్ల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, మేమే అసలైన వాళ్ళమని తెలు పుతూ తమ పబ్బం గడుపుకొనేందుకు 'వేషాలు' వేస్తుంటారని తెలిపారు.

ప్రభుత్వం గుర్తింపు కార్డు పొందిన వారే నిజమైన జర్నలిస్టుగా ఉంటారని ఆ గ్రామస్తులు తెలిపారు. ఈ ట్యూబ్ ఆ ట్యూబ్ అంటూ కొంత మంది హంగమా చేస్తున్నారన్నారు. సంగారెడ్డి మండలం టౌన్ సదాశివపేట మున్సిపాలిటీ కొండాపూర్ కంది మండలాల్లో జర్నలిజం విలువ కాపాడే వ్యక్తులు లేకపోవడంపై వారు ఆవేదనను వ్యక్తం చేస్తు న్నారు. డీపీఆర్వో నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని ఐలాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

## పీవీ సునీల్ కుమార్, ఇతరులపై చర్య తీసుకోండి

- సీఎం చంద్రబాబుకు ఆర్ఆర్ఆర్ ఫిర్యాదు!

**ఉండి, మహానాడు:** ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్, ఇతరులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా రఘురాం కృష్ణంరాజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఫిర్యాదు చేశారు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, నాపై జరిగిన కస్టడీయల్ హింసపై, చర్య తీసుకోవాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో సహా, పీవీ సునీల్ కుమార్, మరో ఐపీఎస్ సీతారామాంజనేయులు, సీఐడీ అధికారి





విజయపాల్, డాక్టర్ ప్రభావతి(గుంటూరు జీజీహెచ్) నిందితులుగా ఫిర్యాదు చేయడం, ఆ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. రాష్ట్ర హైకోర్టు సీఐడీ అధికారి విజయ పాల్ కు ముందస్తు బెయిలు నిరాకరించడం, పీవీ సునీల్ కుమార్ దర్యాప్తులో జోక్యం చేసుకుంటూ, బెదిరింపులకు పాల్పడుతుండడంతో ఈ కేసులో నిందితులను తక్షణమే కస్టడీలోనికి తీసుకోవాల్సిన అవసరం ఉందని, తక్షణమే న్యాయం చేయవలసిందిగా రఘురామ సీఎంకు అభ్యర్థించారు.



## నరసింహారావు సేవలు సమాజానికి అవసరం

- దేవబత్తుల పదవీ విరమణ సభలో వక్తలు

**విజయవాడ, మహానాడు:** వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసిన నరసింహారావు సేవలు సమాజానికి అవసరమని, 37 ఏళ్ళు వాణిజ్య పన్నుల శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టి ఆదివారం పదవీ విరమణ చేసిన దేవబత్తుల నరసింహా రావు కృషి అభినంద నీయమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం గౌరవ అధ్యక్షుడు గడిపూడి వెంకటరాయుడు, ప్రముఖ స్పిన్నింగ్ మిల్ అధినేత బసవపున్నయ్య, మహానాడు మీడియా అధినేత బోడేపూడి వెంకట సుబ్బారావు, మోదుగుల సత్యనారాయణ, పద్మేశ్వర రావు దేవ బత్తుల అన్నమయ్యతో పాటు గ్రానైట్ వ్యాపారులు బిల్డర్లు, ఏదో వ్యాపారం సంఘాల నేతలు, ఉద్యోగులు పలువురు పాల్గొని నరసింహారావు దంపతులను ఘనంగా సత్కరించారు.





## మహిళల ఆరోగ్య సంరక్షణకు కట్టుబడి ఉన్నాం...

- సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ, మహానాడు:** మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల ఆరోగ్యమే కుటుంబం, సమాజ శ్రేయస్సుకు పునాది అని మేం బలంగా నమ్ముతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పింక్ పవర్ రన్ 2024 కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇంకా ఏమన్నారంటే... మీరు వేసే ప్రతి అడుగు భవిష్యత్ లో మహిళలు ఒంటరిగా సవాళ్ళను అధిగమించేలా చేస్తుంది. దీన్ని ఇలాగే ముందుకు తీసుకెళ్దాం. మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం మరిన్ని హాస్పిటల్స్ నిర్మించడంతోపాటు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తాం. మనమంతా కలిసి తెలంగాణ మహిళలకు ఆరోగ్యకరమైన, మరింత సాధికారత గల భవిష్యత్తును నిర్మిద్దాం.

# ప్రజలారా... మీ ఆయుధం మేమవుతాం

- మీ ఇండ్లపై బుల్డోజర్ దిగాలంటే... ముందు బీజేపీ కార్యకర్తలను తాకాలి
- మీ ఆస్తులకు మేం రక్షణగా ఉంటాం
- తెగించి కొట్లాడేందుకు బీజేపీ సిద్ధం
- పేదల ఇండ్లను కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?
- 6 గ్యారంటీలు అమలు చేయకుండా మోసం చేయడమే ఇందిరమ్మ పాలనా?
- మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లపై హైడ్రా దాడులు
- హామీల అమలు, మాజీ సర్పంచుల బిల్లుల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే
- హైడ్రా దాడులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- హైదరాబాద్ బర్కత్‌పురాలో ఎంపీ లక్ష్మణ్ తో సేవా పక్వాడ్ ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన బండి సంజయ్





**హైదరాబాద్,మహానాడు:** హైడ్రా దాడుల విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. హైడ్రా దాడులపై ప్రభుత్వం పున: సమీక్షించుకోకుంటే బీజేపీ తెగించి కొట్లాడేందుకు సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రజాలరా.... మీకు అండగా బీజేపీ ఉంది. మీ ఆస్తులను రక్షించే బాధ్యత తీసుకుంటాం. మీ ఆయుధం మేమవుతాం. పేదలకు ఆయుధంగా బీజేపీ మారబోతోంది. మీ ఇండ్లపై హైడ్రా బుల్డోజర్లు దిగాలంటే... ముందు బీజేపీ కార్యకర్తలపైన, మాపైన బుల్డోజర్లపై దిగిన తరువాతే మీ ఇండ్లను తాకాలి. అందుకు పూర్తిగా సన్నద్ధమై ఉన్నం. ప్రభుత్వం కూడా పేదల ఇండ్ల కూల్చే ముందు దానికి సిద్ధం కండి. ఈ విషయంలో ఎందాకైనా తెగించి కొట్లాడేందుకు రడీగా ఉన్నం"అని స్పష్టం చేశారు.

హైదరాబాద్ బర్కత్‌పురాలోని బీజేపీ సిటీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా పక్వాడ ఫోటో ఎగ్జిబిషన్ ను రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారితో కలిసి మీడియాతో మాట్లాడుతూ హైడ్రా దాడులు, కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలు, బీఆర్ఎస్, కాంగ్రెస్ చేసిన మోసాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

బండి సంజయ్ఏమన్నారంటే.... ఈరోజు ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రతి ఒక్కరూ వీక్షించాలి. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నా. తెలంగాణలోని ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా, ఏ వ్యక్తిని కదిలించినా హైడ్రా దాడులపైనే చర్చ జరుగుతోంది. హైడ్రా దాడులను చూసి బాధపడనోడు పాపాత్ముడు. మరి ప్రభుత్వం ఎందుకు పున: సమీక్షించుకోవడం లేదో అర్థం కావడం లేదు. పైగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ప్రచారం చేయిస్తున్నారు.

సర్కార్ తీరు దామిట్ కథ అడ్డం తిరిగినట్లుగా ఉంది. పెద్దలు ఆక్రమించిన భవనాలను కూలగొడతారని మేం మొదట భావించాం. కానీ పేదల ఇండ్లు కూలుస్తున్నారు. పేద ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు. కొత్త ఇల్లు కట్టుకుని గ్రుహ ప్రవేశం చేస్తే... ఆ ఇంటి తోరణాలు వాడకముందే వచ్చి కూల్చేస్తున్నారు. అన్ని అనుమతులు తీసుకుని, బ్యాంకు రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకుంటే.. వాటిని కూల్చడం ఎంత వరకు న్యాయం? వాళ్లంతా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుని బతుకుతున్న కుటుంబాలు.

ఆ ఇండ్లపై దాడులు చేస్తే వాళ్లకు దిక్కెవరు? వాళ్లు ఎట్లా బతకాలి? కాంగ్రెస్ తీరువల్ల హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతిన్నది. తెలంగాణలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నది. దీనిపై ఆలోచించకుండా ప్రభుత్వం మొండి వైఖరి ఆవలంబించడం సరికాదు. బీజేపీ పూర్తిగా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వ దాడులకు వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందిస్తున్నాం. పేదలకు ఆయుధంగా బీజేపీ మారబోతోంది. ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాడుతుంది.

పేద ప్రజాలరా.... మీకు అండగా బీజేపీ ఉంది. పేదలకు ఆయుధంగా బీజేపీ మారబోతోంది. మీ ఇండ్లపై బుల్డోజర్లు దిగాలంటే... ముందు బీజేపీ కార్యకర్తలపైన,మాపైన బుల్డోజర్లపై దిగిన తరువాత మీ ఇండ్లను తాకాలి. అందుకు పూర్తిగా సన్నద్ధమై ఉన్నం. ప్రభుత్వం కూడా పేదల ఇండ్ల కూల్చే ముందు దానికి సిద్ధం కండి.

సిగ్గుండాలే.. పేదల ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా? పేదల ఉసురు తీసుకోవడమే ఇందిరమ్మ రాజ్యమా? 6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేయడమే ఇందిరమ్మ రాజ్యమా?..పేదలు కన్నీళ్లు పెడుతుంటే మీకు కన్పించడం లేదా? బీఆర్ఎస్ కు, మీకు తేడా ఏముంది? గతంలో బీఆర్ఎస్ కూడా ఇట్లనే చేసింది. మీరు అదే పంథా కొనసాగుతున్నరు. మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా బీఆర్ఎస్ మోసం చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ కూడా వాళ్లను మోసం చేస్తూనే ఉంది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ మోసం చేసింది... కాంగ్రెస్ సైతం 6 గ్యారంటీల అమలు పేరుతో ఓట్లు దండుకుని ప్రజలను నిండా మోసం చేసింది.

పేదల స్థల్లాల్లోనే కలెక్టరేట్లు, ఫైర్ స్టేషన్ల నిర్మాణం పేరుతో పేదల స్థలాలను బీఆర్ఎస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చేస్తోంది.

అందుకే పేదలకు అండగా ఉండటానికి, ప్రజల ఆస్తులు కాపాడటానికి బీజేపీ తెగించి కొట్లాడేందుకు సిద్ధమైంది. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే ప్రణాళిక రూపొందించి అమలు చేయబోతున్నాం.



03
అమ్మవారి దర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట



03
పేదల రక్తం మీద, కన్నీళ్ల మీద మూసీ సుందరీకరణ చేస్తావా?



05
తిరుమల జోలికి వెళ్లొద్దు



07
చేనేత వస్త్రాలపై నారా భువనేశ్వరి పిలుపు అభినందనీయం

జనం గుండె చప్పుడు
మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 30, సెప్టెంబర్ 2024 ‖

## మంగళగిరిలో ఏ టూ ఏ రన్

- ప్రారంభించిన హీరో నిఖిల్

**మంగళగిరి, మహానాడు:** మంగళగిరిలో ఏ టూ ఏ రన్ ఉత్సాహంగా సాగింది. ఎన్నారై జంక్షన్ నుంచి 3కె, 5కె, 10కె రన్ విభాగాలుగా జరిగింది.

సినీ హీరో నిఖిల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రన్‌లో యువత, విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసులు భారీగా పాల్గొన్నారు. గుండె జబ్బులపై అవగాహన పెంచేందుకు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు రన్ కార్యక్రమంలో పాల్గొన్నట్టు నిఖిల్ తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... జీవనశైలిలో మార్పులే వ్యాధులకు కారణం. అందరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. 5




వేల మందితో రన్ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం.

మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారు. మంగళగిరిలో త్వరలో మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొంటాను.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ మళ్లీ గెలిచి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలి

- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) స్థానిక కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సమక్షంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ వెరిఫికేషన్, క్లస్టర్ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే క్లస్టర్ యూనిట్, బూతు ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేశారు. క్లస్టర్,బూత్,యూనిట్ ఇన్చార్జిలు ప్రతి గ్రాడ్యుయేట్ ఓటును నమోదు చేయించాలని సూచించారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ మళ్ళీ గెలిచి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్లు పాల్గొన్నారు.



**కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్, మాజీ మంత్రి ఆలపాటి రాజా, ఎమ్మెల్యే లు జూలకంటి బ్రహ్మా రెడ్డి, గల్లా మాధవి, నసీర్, రామాంజనేయలు తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో విజయాలు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఇదే సందర్భంలో గుంటూరు - కృష్ణ జిల్లా లో పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నిక, ఓటర్లు నమోదు అంశాలపై చర్చించారు.**

### మూడోరోజు వైభవంగా పాదయాత్ర..

## నేడే మెట్లోత్సవం..!

**ఆర్సీవై తిరుమల పరిరక్షణ పాదయాత్రలో భక్తజనంతో కిటకిట**

**శ్రీనివాస మంగాపురం చేరుకున్న పాదయాత్ర**

**నేడు (సోమవారం) భక్తిశ్రద్ధలతో మెట్లోత్సవం నిర్వహణ**

**తిరుమల,మహానాడు:** తిరుమల పుణ్యక్షేత్ర పరిరక్షణ పవిత్రత కోసం రామ చంద్ర యాదవ్ నేతృత్వంలో మూడురోజులుగా జరుగుతున్న "తిరుమల పరి రక్షణ పాదయాత్ర" ఆదివారం (మూడోరోజు) ముగిసేసరికి శ్రీనివాస మంగా పురానికి చేరుకుంది. ఈరోజు ఉదయం రొంపిచర్ల క్రాస్ నుండి మొదలైన పాదయాత్ర చిన్న గొట్టిగల్లు, బాక్రాపేట మీదుగా కొనసాగింది.. ఆద్యంతం భక్తజన కోలాహలం, భజనలు, కీర్తనలతో భక్తిశ్రద్ధలతో సాగింది.. వందలాది మంది భక్తులు దారి పొడవునా హారతులు ఇస్తూ, నడుస్తూ మద్దతు తెలుపుతున్నారు. ఈ నెల 27న పుంగనూరులో వీరాంజనేయ స్వామి ఆలయం నుండి మొదలైన పాదయాత్ర మొదటి రోజు సోమల వరకు, రెండో రోజు




రొంపిచర్ల క్రాస్‌వరకు, మూడో రోజున శ్రీనివాసమంగాపురం వరకు నాదిహచారు.

**నేడు "మెట్లోత్సవం"..!**

ఈ పాదయాత్రలో చివరి అంకం మెట్లోత్సవం కార్యక్రమం.. సోమవారం ఉదయం 7 గంటలకు "శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి" దర్శనంతో పాదయాత్ర మొదలు పెట్టి తిరుపతి మీదుగా ఉదయం 9 గంటలకు అలిపిరి చేరుకోనున్నారు.. అక్కడి నుండి మెట్లోత్సవం నిర్వహిస్తూ.. తిరుమల చేరుకొని, రాత్రి తిరుమలలో బస చేసి, 1 వ తేదీ ఉదయం నాలుగు గంటలకు స్వామి వారి దర్శనం చేసుకున్న తర్వాత.. అక్కడ విలేఖరుల సమావేశం నిర్వహించి, అనంతరం టీటీడీ అధికారులకు వినతి పత్రం ఇవ్వనున్నారు.

# అభివృద్ధి, స్వేచ్ఛకు ప్రభుత్వ ప్రాధాన్యత

- ఆస్తులు కాపాడడం ప్రభుత్వ బాధ్యత
- శాన్ ఫ్రాన్సిస్కోలో తెలుగు కమ్యూనిటీ మీట్ అండ్ గ్రీట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**శాన్‌ఫ్రాన్సిస్కో,మహానాడు:**

అభివృద్ధి, స్వేచ్ఛ ప్రధాన అంశాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సదరన్ కాలిఫోర్నియా తెలుగు కమ్యూనిటీ, స్థానిక కాన్సుల్ జనరల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గతంలో ఫ్యూడల్ మన స్తత్వంతో బందీ చేయబడిన రాష్ట్రాన్ని పూర్తి స్వేచ్ఛయుత రాష్ట్రంగా మార్చామని.. భవిష్యత్తులో ఈ విధానం కొనసాగుతుందని తెలిపారు.

ఎవరు ఏ భావజాలానైనా వ్యక్తపరిచే వాతావరణాన్ని తెలం గాణ రాష్ట్రంలో ఏర్పరిచామని వివరించారు. అమెరికాలో స్థిరపడిన తెలుగు వారి మేధస్సు అంతా తెలంగాణ రాష్ట్రం తో పాటు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఏమాత్రం అవకాశం ఉన్న ఉపయోగపడాలని.. తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టి అభివృద్ధిని పరుగులు పెట్టించాలని వారిని కోరారు.

హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్... ఇళ్ల నిర్మాణం పేరిట రాళ్లు కనుమరుగైపోయాయి. లేక్స్ కబ్జా చేసి ఇల్లు కట్టు



కున్నారు. పార్కులు లేకుండా పోయాయి.

లేక్స్ లేకపోతే వరదలు వచ్చినప్పుడు ఇటీవల విజయవాడ నగరం వరదలో చిక్కుకు పోయిన పరిస్థితులు హైదరాబాదులోనూ ఏర్పడతాయి. నది గర్భంలో ఇల్ల నిర్మాణాలు చేస్తున్నారు. వీటిని ఇప్పటికీ ఆపకపోతే భవిష్యత్తు తరాలకు పెద్ద ప్రమాదం వాటిల్లుతుంది.

హైదరాబాద్‌కి ప్రాణాంతకంగా మారుతుంది. పేదవాళ్లను అడ్డంపెట్టి బిల్డర్స్ నిర్మాణాలు చేపట్టి వ్యాపారం చేస్తున్నారు. ధన, మానప్రాణాలు కాపాడడం ప్రభుత్వం బాధ్యత. ఆస్తులు కాపాడడం ప్రభుత్వం బాధ్యత. అందులో భాగంగా చెరువులను రక్షించేందుకు భవిష్యత్తు తరాలను అందించేందుకు తెలంగాణ రాష్ట్రంలో చర్యలు చేపట్టాం. వందల చెరువులు కనపడకుండా పోయాయి. కనీసం చెరువు గర్భంలో కట్టుకోకుండా అయినా ఆపాలి అనేది మా ప్రభుత్వం ఆలోచన అన్నారు. మూసీ నదిలో మంచినీరు పారించడం పార్కులు తయారు చేయాలనేది ప్రభుత్వం ఆలోచన.

మూసి పునర్జీవం కార్యక్రమంలో భాగంగా నిర్వాసితులకు పూర్తి అవగాహన కల్పించి పునరావాస చర్యలు చేపడుతున్నాం. వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, వారి పిల్లలు చదువుకునేందుకు అవకాశం కల్పించడం, వారి ఆరోగ్యానికి సంబంధించిన జాగ్రత్తలు చేపట్టడం.. వారంతా మంచి వాతావరణంలో బతికేలా చూడడమే ప్రభుత్వ ఉద్దేశం. మూసీ నది పరివాహక ప్రాంతంలో కుటుంబాలు ఆరోగ్యంగా జీవించేందుకు ఆ నదిని తీర్చిదిద్దాలనేది ప్రభుత్వం ఆలోచన. కలుషితమైన మూసీ నదిలో జీవించడం ఎవరికి కూడా మంచిది కాదు అన్నారు.

రాష్ట్రంలోని వనరులను గుర్తించి పద్ధతి ప్రకారం విని యోగిస్తాం, రాష్ట్రంలో విద్య, వైద్యం, సేవా రంగాలను తీర్చిదిద్దు తామని, రాష్ట్రసమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటు, సింగరేణి సిఎండి బలరాం నాయక్, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి దర్శనంలో

# సామాన్య భక్తులకే పెద్దపీట

- దసరా ఉత్సవాల విజయవంతానికి మీడియా సహకారం అవసరం.
- అధికారులు, మీడియా సమన్వయంతో భక్తులకు మెరుగైన సేవలు అందిద్దాం.
- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.

**విజయవాడ,మహానాడు:**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు మెరుగైన సేవలందించి త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పించి ఉత్సవాలు విజయవంతం చేయడంలో మీడియా సహ కారం అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు.

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు మీడియా ప్రతినిధుల సలహాలు సూచనలు స్వీకరించేందుకు ఆది వారం కలెక్టర్ సృజన, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌతమిశాలి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామరావు తదితరులతో కలిసి పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రా నిక్ మీడియా ప్రతినిధులు, పోలీస్, దేవాదాయ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించ డంలో మీడియా ప్రతినిధుల సలహాలు, సూచనలు అవసరమ న్నారు. వీటిని పరిగణనలోకి తీసుకొని ఈ ఏడాది ఉత్సవాలను వైభ వంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే దసరా ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తిచేస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు దసరా ఉత్సవాల నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందజేశారు. మీడియా ప్రతినిధుల సూచనలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సామాన్య భక్తులకు సంతృప్తికరంగా ఉండేలా అమ్మవారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూలైన్లు, స్నాన ఘట్టాలు, మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు నిరంతరం తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అమ్మవారి దర్శనం త్వరితగతిన జరిపిం చడంపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు.

భక్తుల దాహార్తిని తీర్చడానికి 27 ప్రాంతాలలో తాగునీటి బాటిల్స్ సరఫరా చేసేందుకు మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం లగేజీ, చెప్పులు భద్రపరుచుకునేందుకు 30 క్లాక్ రూములను ఏర్పాటు




చేస్తున్నామన్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసే వీఐపీ, వీవీఐపీలు, ప్రజాప్రతినిధులు కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి దర్శనం కల్పించి సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమ్మవారి ఉత్సవాల నిర్వహణపై ఎప్పటికప్పుడు భక్తులకు సమాచారాన్ని అందించడంలో మీడియా పాత్ర కీలకమన్నారు.

మీడియా ప్రతినిధులకు అవసరమైన ప్రత్యేక డ్యూటీ పాసులను జారీ జారీచేయనున్నామని తెలిపారు. ఎప్పటిలాగే కొండపైన రాజ గోపురం సమీపంలో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేసి, మీడియా ప్రతినిధుల కోసం కంప్యూటర్లు, ఇంటర్నెట్ వైఫై వంటి సదుపా యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మీడియా ప్రతినిధులకు ఎదురయ్యే ఇబ్బందులను సత్వరం పరిష్కరించేలా పోలీస్, దేవాదాయ శాఖ అధికారుల సమన్వయానికి సమాచార శాఖ అధికారులను లైజనింగ్ అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు.

ఉదయం 7 గం. నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి 9 గంటల వరకు, రాత్రి 9 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు ఇలా.. మూడు షిఫ్ట్లో సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది విధుల్లో ఉండేలా ప్రతిపాదనలు రూపొందించామన్నారు.

**లోటుపాట్లను సరిచేసుకుంటూ ముందుకెళ్తాం: సీపీ రాజశేఖరబాబు**

నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ గతేడాఇ ప్రింట్ మీడియాలో ప్రచురితమైన కథనాలను సమా వేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. గత ఉత్సవాలలో ఎక్కడైతే లోటుపాట్లు జరుగుతు న్నాయి అనేది మీడియా ప్రతినిధులు కథనాల ద్వారా తెలియ చేశారో అటువంటివి పునరావృతం కాకుండా చూసేలా అధికారు లకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామన్నారు.

గతేడాది కంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య అధికంగా ఉండవచ్చునన్న అంచనాల నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. అయితే భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా వాస్తవ సమాచారాన్ని భక్తులకు అందించి దసరా ఉత్సవాల విజయవంతంలో సహకరించాలని మీడియా ప్రతినిధులకు పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అనవసర గందరగోళం తలెత్తకుండా ఉండేందుకు ఈ ఏడాది యూనిఫామ్‌తో పోలీస్ అధికారులు, సిబ్బంది అమ్మవారి దర్శనా నికి అనుమతించడం లేదని ఆయన తెలిపారు.

మూలా నక్షత్రం రోజున మీడియా ప్రతినిధులకు ఇబ్బంది కలగకుండా మీడియా ప్రతినిధుల ద్విచక్ర వాహనాలను మోడల్ గెస్ట్ హౌస్ వరకు అనుమతించేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకు రాజీవ్ గాంధీ పార్క్, భవానీపురం ఫ్లై ఓవర్ వద్ద విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, పోలీస్, దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి దసరా ఉత్సవాలను విజయవంతం చేసి రానున్న ఏడాదికి స్ఫూర్తిదాయ కంగా నిలిచేలా కృషిచేద్దామని ఆయన కోరారు. సమావేశంలో డీసీపీలు ఏబీటీఎస్ ఉదయరాణి, ఎం.కృష్ణమూర్తి నాయుడు, అడిషనల్ డీసీపీ జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల రక్తం మీద, కన్నీళ్ళ మీద మూసీ సుందరీకరణ చేస్తావా?

**- సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్, మహానాడు:**

పేదవాళ్ల రక్తం మీద, కన్నీళ్ళ మీద మూసీ సుందరీ కరణ చేస్తావా? చేయడానికి రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి.. అయినా వాటిని వదిలేసి మూసి నది మీద పడి పేదల ఉసురు తీస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి చర్యలపై మండిపడ్డారు. లంగర్ హౌస్ హసీంనగర్ లో మూసీ ప్రాజెక్ట్ బాధితులకు అండగా నిలిచేందుకు మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ బృందం వెళ్ళింది. ఈ సందర్భంగా బాధితులు తమ ఆవేదనను మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ బృందానికి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు ఏమన్నారంటే... రేవంత్ రెడ్డి ఈరోజు పేదల విషయంలో అనవసర ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఇళ్లన్నీ కూలగొట్టి ప్రపంచ బ్యాంకుకు మన భూములను కుదువబెడతాడంట.

మూసీ నది సుందరీకరణ పేరుమీద రిసాట్లు గట్టి హెూటల్ కట్టి ఏదో ఉద్ధరిస్తాడంట. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టకుండా... ఎన్నికల్లో ఇవ్వని హామీ కోసం ఎందుకు కూల్చడం? ఇందులో ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. మహిళలకు ఇచ్చేందుకు 2500 లేవు కానీ పేదల బతుకులను కూల్చేందుకు 1,50,000 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? కెసిఆర్ 200 పెన్షన్ 2000 చేసిండు. రేవంత్ రెడ్డి 2000 పెన్షన్ 4000 చేస్తా అన్నాడు కానీ ఇప్పటివరకు కేసీఆర్ ఇచ్చిన పెన్షన్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదు.

అసెంబ్లీలో పెన్షన్ ఎప్పుడు ఇస్తావు అని నిలదీస్తే పైసలు లేవని





చేతులెత్తేశారు. మరి మూసీ ప్రాజెక్టు కోసం లక్షల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? మేనిఫెస్టోలో మూసీ గురించి చెప్పలేదు కదా.

ఆరు గ్యారెంటీల గురించి చెప్పావు కదా ఎందుకు మూసీ గురించి డ్రామాలు చేయడం? కేసీఆర్ ఎన్నికల్లో చెప్పకున్నా కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రేవంత్ రెడ్డి ఎన్నికల్లో లక్షతో పాటు ఒక తులం బంగారం కూడా ఇస్తా అన్నాడు. బంగారం లేదు లక్ష రూపాయలు లేవు. ఎవరికోసం మూసీ ప్రాజెక్ట్ నిర్మిస్తున్నావు.? ఇందులో ఎవరెవరి హస్తముంది. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించారు. ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్ నిర్మించే కార్యక్రమం చేశారు. రేవంత్ రెడ్డి కూలగొట్టే కార్యక్రమం పెట్టుకున్నారు. ఇతర రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ బుల్డోజర్ రాజ్యం నడవదు అని ప్రచారం చేస్తున్నాడు. కానీ, హైదరాబాద్ లో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గూండా రాజ్ రాజ్యం తెచ్చారు.

కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును తీసేసి బుల్డోజర్ గుర్తును పెట్టుకోవాలి. ఇది మీ అయ్య జాగిరి కాదు రేవంత్ రెడ్డి. ఇక్కడ 30 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. ఇక్కడ ఉండే ప్రజలు అన్ని రకాల టాక్సు కడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించుకున్న నిర్మాణాలే కదా. కేసు పెట్టేది ఉంటే ఏ ప్రభుత్వమైతే అనుమతులు ఇచ్చిందో వారి మీద కేసు పెట్టండి. మీరు ధైర్యంగా ఉండండి బుల్డోజర్ రావాల్సి వస్తే మమ్మల్ని దాటుకొని రావాలి. మీరు ఫోన్ చేస్తే అర్థగంటలో మీ ముందు ఉంటాం. బీఆర్ఎస్ పార్టీ మీకు కోర్టు ద్వారా న్యాయం చేపిస్తుంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 30, సెప్టెంబర్ 2024 ‖

# ‘సిట్’ పేరుతో హడావిడి ఎందుకు?

- కల్తీ నెయ్యిపై ఆధారాలుంటే కేసు పెట్టొచ్చు కదా?
- సనాతన ధర్మం పేరుతో పవన్‌కళ్యాణ్ రాజకీయం
- దీక్షలో చెప్పులు ధరిస్తారా? సినిమాలు చేస్తారా?
- అదేనా హిందూ ధర్మంపై పవన్‌కళ్యాణ్ చిత్తశుద్ధి
- మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



**తాడేపల్లి,మహానాడు:** టీటీడీలో కల్తీ నెయ్యి వాడారని ఆరోపించిన సీఎం చంద్రబాబు, దానిపై ఆధారాలుంటే కేసు పెట్టాలి కానీ, ఇలా ‘సిట్’ పేరుతో హడావిడి ఎందుకు చేస్తున్నారని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రశ్నించారు. అతి పవిత్రమైన టీటీడీ లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారని, అందుకు ఆయనకు ఎప్పటికైనా పరిహారం తప్పదని స్పష్టం చేశారు. తన దుష్ప్రచారం బెడిసి కొట్టడంతో, యథావిధిగా యూటర్న్ తీసుకున్న చంద్రబాబు, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వెల్లంపల్లి ఆక్షేపించారు.

చెన్నై డెయిరీ నుంచి జూలై 6, 12వ తేదీల్లో వచ్చిన నాలుగు ట్యాంకర్ల నెయ్యిలో నాణ్యత లేదని తేలడంతో, వాటిని వెనక్కి పంపామని టీటీడీ ఈఓ ప్రకటించగా, ఆ నెయ్యి వాడారని సీఎం చంద్రబాబు చెప్పడాన్ని ప్రస్తావించిన మాజీ మంత్రి, రెండింటికీ పొంతన లేకపోతే ఎలా అని ప్రశ్నించారు.

మరోవైపు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రెండు అడుగులు ముందుకేసి హిందూ సనాతన ధర్మాన్ని తాను కనుగొన్నట్లు చెబుతున్నారని మాజీ మంత్రి వెల్లంపల్లి ఆక్షేపించారు. అసలు దీక్షలో ఉన్న వారు ఎవరైనా పాదరక్షలు ధరిస్తారా? సినిమాలు చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. తప్పు చేసిన వారే ప్రాయశ్చిత్త దీక్ష చేస్తారన్న ఆయన, టీటీడీ లడ్డూల తయారీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేశారు కాబట్టే, పవన్‌కళ్యాణ్ ఆ దీక్ష చేస్తున్నారని అన్నారు.

విజయవాడ వరదల్లో ముందుగా ప్రజలను అప్రమత్తం చేయడంలోనూ, ఆ తర్వాత సహాయక చర్యల్లోనూ సీఎం చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి ఆక్షేపించారు. విజయవాడ వరదల సాకు చూపి వందల కోట్ల చందాలు వసూలు చేశారన్న ఆయన, ఆ నిధులు ఖర్చు చేయలేదని ఆరోపించారు. వరద బాధితు లను ప్రభుత్వం ఏ విధంగా ఆదుకోలేదని చెప్పారు.

నష్ట పరిహారం, ఆహారం కోరుతూ కుమ్మరిపాలెం వాసులు రోడ్డెక్కితే పోలీసులతో కొట్టించారని వెల్లంపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వరద బాధితులకు ప్రకటించిన సాయాన్ని కూడా సరైన ఎన్యుమరేషన్ లేకుండానే పంచేశారని విమర్శించారు. ఇందుకు చంద్రబాబు అటు దైవాగ్రహానికి, ఇటు ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని ఆయన హెచ్చరించారు.

## రైతులను అప్పుల ఊబి నుంచి
# బయట పడేసేందుకే రైతు దీక్ష

- రైతన్నలకు నష్టం చేస్తే మంచిది కాదనే సోయి రేవంత్ రెడ్డికి లేదు
- ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్,మహానాడు:** సోమవారం ఉదయం 11 గంటల నుంచి మంగళవారం ఉదయం 11 గంటల వరకు 24 గంటలపాటు ఇందిరాపార్క్ దగ్గర రైతు దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఇందులో పెద్ద ఎత్తున రైతులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులందరూ పాల్గొంటారు. రైతులకిచ్చిన హామీలను నెరవేర్చేలా.. ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తీసుకురావటమే రైతు దీక్ష లక్ష్యం.

ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఖర్గే సమక్షంలో 6 గ్యారంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చారు. అందులో రైతుల కోసం రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, వడ్లకు రూ.500బోనస్, కౌలు రైతులకు రైతుబంధు, రైతుకూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని హామీ ఇచ్చారు.

ఇంకా ఒక అడుగు ముందుకు వేసి ఎవరైనా లోన్ లేని వాళ్ళు ఉంటే వెంటనే బ్యాంకుకు వెళ్లి రుణం తీసుకోండి.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పారు.ప్రస్తుతం రేవంత్ రెడ్డి పిల్లి గంతులు వేస్తూ దిక్కులు చూస్తున్నాడే తప్ప చప్పుడు చేయడం లేదు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి ప్రజల్లో నమ్మకం కలిగించే ప్రయత్నం చేశారు. నమ్మకం పోతుందన్న క్రమంలో అన్ని రకాల నిధులు ఆపి రైతు రుణమాఫీ మొదలుపెట్టారు.

బ్యాంకులు 73 లక్షల రైతులని చెప్తే.. రేవంత్ రెడ్డి 65 లక్షలని, చివరికి 48 లక్షల మంది రైతులకు రూ.34 వేల కోట్లు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్నారు.రకరకాల నిబంధనలతో దాన్ని తగ్గించే ప్రయత్నం చేయబోతే రైతుల ఆగ్రహానికి తోక ముడిచి అందరికీ ఇస్తామని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి కార్యాలయం నుండి రాష్ట్రంలో 17వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని ఒక ప్రకటన చేశారు. కానీ, ఇప్పటివరకు ఎంత రుణమాఫీ అయిందనేది అధికారుల దగ్గర కూడా లెక్కలేదు. రుణమాఫీ జరగలేదని మేడ్చల్ ఎంపీడీవో ఆఫీసులో ఒక రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

రేవంత్ రెడ్డి మోసపు మాటలకు మారు పేరుగా నిలిచారు. అబద్ధాలే ఆయన జీవితం కాబట్టి మేమంతా ఐక్యమై సర్కారు మెడలు వంచే ఆందోళన చేస్తేనే రుణమాఫీ అవుతుందని రేపు ఇందిరాపార్క్ దగ్గర చేస్తున్న దీక్ష చేపడుతున్నాం. రైతులు పెద్దఎత్తున పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

రేపు ఉదయం 11 గంటలకు మొదలై ఎల్లుండి ఉదయం 11 గంటల వరకు 24 గంటల పాటు ఈ రైతు దీక్ష జరగబోతుంది. రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

రైతన్నలకు నష్టం చేస్తే మంచిది కాదనే సోయి రేవంత్ రెడ్డికి లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రేవంత్ రెడ్డి మాటలు చూస్తే ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా కనిపించడం లేదు. ప్రభుత్వం మెడలు వంచడానికి మీ పక్షాన మేము చేస్తున్న దీక్షకు తరలిరావాలని రైతన్నలకు పిలుపు నిస్తున్నాం.

ఘట్‌కేసర్‌లో 1,206 మంది రుణం తీసుకుంటే ఇంకా 1,006 మందికి రుణమాఫీ కాలేదు. పూడూరు సొసైటీలో కూడా రుణమాఫీ కాలేదు. రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకే ఈ దీక్ష చేస్తున్నాం. రైతులకు భరోసా కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులందరం ఇందిరాపార్క్ దగ్గర రేపు దీక్ష చేస్తున్నాము. రేపు జరగబోయే దీక్షలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి
# విశేష పూజలు

**మంగళగిరి, మహానాడు:** తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా ఆదివారం మంగళగిరి నియోజకవర్గంలో రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు చిల్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో విశేష పూజలు జరిగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు గాదె



వెంకటేశ్వరరావు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగలకు చేనేత వస్త్రాలనే ధరిద్దాం..నేతన్నలను ఆదరిద్దాం..

- నారా భువనమ్మ పిలుపు మేరకు చేనేతలకు అండగా నిలబడదాం
- హెూంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి,మహానాడు:** పండుగలకు చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ఆదరిద్దామని హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సతీమణి నారా భువనేశ్వరి గారి పిలుపు మేరకు తెలుగు ప్రజలు చేనేతలకు అండగా నిలవాలని ఆమె పిలుపు నిచ్చారు. ఒంట్లో నరాలను దారాలుగా పోగు చేసి కష్టపడి..రక్తంతో రంగులు అద్దుతూ చెమటోడ్చే చేనేతల బతుకు చిత్రం మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. రాబోయే రోజుల్లో వరుస పండుగల నేపథ్యంలో మన సంస్కృతి, సంప్రదాయాలను చాటే వస్త్రాలను ధరించడంతో పాటు చేనేతల కళారూపాలకు పెద్దపీట వేయాలన్నారు. మన కుటుంబంతో పాటు మన ఇంట్లో ఆనందంగా పండుగ చేసుకోవడంతో పాటు చేనేత వస్త్రాలపై ఆధారపడి బతికే అందరి ఇళ్లల్లో పండుగ సంతోషం నింపాలని హెూంమంత్రి అనిత ఆకాంక్షించారు.



# మేము పాత కొత్త తరాలకు వారధులం

1950-70లో పుట్టిన మేము ఒక ప్రత్యేక తరానికి చెందిన వాళ్ళం. చాలా సాధారణ స్థాయి బళ్ళో చదువుకున్నా, దాదాపు మా తరం వాళ్ళు అన్ని విషయాలలో నిష్ణాతులుగా కనిపిస్తారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకోకున్నా, మాకు ఆ భాష మీద ఉండే పట్టు అమోఘం.

ఒక్క ఆంగ్లమే కాదు మేము చదువుకొన్న ప్రతి విషయంలో ఎంతో ప్రతిభ చూపించేవాళ్ళము. లెక్కలు, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం ఇంకా అనేక విషయాలు ఎంతో శ్రద్ధతో నేర్చుకునేవాళ్ళము.

పోటీ చాలా ఎక్కువ ఉన్న ఈ రోజుల్లో అదేమంత గొప్ప విషయంగా కనపడకపోవచ్చు, కానీ ఆనాడు ఉన్న సామాజిక -ఆర్థిక పరిస్థితులకు మేము సాధించింది చాలా ఎక్కువ అనే చెప్పుకోవాలి.

దాదాపు ప్రతీ కుటుంబంలో కనీసం నల్గురు నుండి ఆరుగురు పిల్లలు ఉండేవాళ్ళు. ఇంత పెద్ద కుటుంబం కేవలం తండ్రి సంపాదన పైనే ఆధార పడేది... అంటే అందరికీ కడుపునిండా తిండి దొరకటమే కష్టం అయ్యేది. పొద్దున్నే చద్దన్నం, మధ్యాహ్నం మామూలు భోజనం ఉండేది. రాత్రికి కూడా అంతే.

పండగ రోజుల్లో మాత్రం కాస్త ప్రత్యేకంగా ఉండేది. బొగ్గుల కుంపటిలోనో, కట్టెల పొయ్యిలోనో వంటలు చేసి, ఇంత మంది పిల్లలను పెంచిన ఆ నాటి తల్లుల ఋణం ఎంత ఇచ్చినా తీర్చుకోలేము.

దాదాపు అందరం దుంపల బడిలోనో ప్రభుత్వ ఉచిత పాఠశాలలోనో చదువుకొన్న వాళ్ళమే. మాలో చాలా మంది డిగ్రీ చదువులకు వెళ్లేవరకూ చెప్పులు లేకుండా నడిచిన వాళ్ళమే! ఆ రోజుల్లో చాలా సాధారణంగా ఉండేది. బడి చదువులు అయిన వెంటనే తల్లి-దండ్రులు తమ బిడ్డలకు ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం వస్తే చాలు అనుకునేవాళ్ళు. ఆ రోజులలో ప్రభుత్వ డిగ్రీ చేసి PG చేసిన వాళ్ళు తక్కువే. మా తరం వాళ్లకి సినిమా, రేడియో తప్ప వేరే వినోదం ఉండేది కాదు. మూడు అణాలు ఇచ్చి తెరకు దగ్గరగా కూర్చొని చూసిన సినిమాలు ఎన్నో.

అదీ కాకుండా, రేడియోలో పాత కొత్త పాటలు వినటం ఎంతో ఇష్టంగా ఉండేది. ఘంటసాల వెంకటేశ్వరరావు, పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం, సుశీల, లీల, జిక్కీ గార్లు పాడిన తెలుగు పాటలు అంటే పడి చచ్చేవాళ్ళం.

ఇక హిందీ పాటల విషయానికొస్తే, పాటల ట్యూన్ ని బట్టి సంగీత దర్శకులెవరో చెప్పే వాళ్ళం. SD బర్మన్, నౌషాద్, మదన్ మోహన్, శంకర్ జైకిషన్, లక్ష్మీ కాంత్ ప్యారేలాల్, కళ్యాణ్ జీ ఆనంద్ జీ... ఒకరేమిటి, ఎన్ని పేర్లు చెప్పుకోవాలో తెలియదు. ఈ సంగీత సామ్రాట్టులు అందించిన పాటలు ఈనాటికీ శ్రోతల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయి.

మాకు ఉన్న మరో వినోదం పగలు గూటిబిళ్ల, గోలీలాట ఏడుపెంకులాట, బుచ్చులాట, రాత్రికి హరికథలు, బుర్ర కథలు, నాటకాలు చూడటం, ఇదే వినోద కాలక్షేపం!

ఈ నాటికీ దాదాపు అందరం 48-65సంవత్సరాలు పూర్తి చేసుకున్న వాళ్ళమే. జీవితంలో ఉన్నత ఉద్యోగాలు చేసుకున్నవాళ్ళమే. పిల్లలను పై చదువులు చదివించి ప్రయోజకుల్ని చేసినవాళ్ళమే! అయినా ఉత్సాహం ఏమాత్రం తగ్గక ఇంకా యువకుల్లా కనిపిస్తున్నవాళ్ళమే. ఈ వయసులో కూడా మన చిన్నప్పటి స్నేహితులను పేరు పేరునా గుర్తుంచుకొని పిలుస్తున్న వాళ్ళమే.

ఇక మాకన్నా అదృష్టవంతులెవరుంటారు?

# హైదరాబాద్ తెలంగాణకి గుండెకాయ

- తెలంగాణ ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు నమ్మవద్దు
- హైదరాబాద్‌లోని మూసి, లెక్ సిటి డెవలప్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం
- మూసి కాల్వ ఇరువైపులా నివాసం ఉన్న వారిని బలవంతంగా ఖాళీ చెపిస్తలేము
- మూసి బాధితులకు ప్రత్యమ్నాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఇచ్చి ఆదుకుంటాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట జిల్లా,మహానాడు:** నేడు కరీంనగర్‌లో ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు ప్రారంభం చేశాం. తెలంగాణ ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు నమ్మవద్దు. హైదరాబాద్ తెలంగాణకి గుండెకాయ. హైదరాబాద్‌లో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తున్నము. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వలే కృష్ణ, గోదావరి జలాలు ద్వారా హైదరాబాద్ ప్రజలకి త్రాగునీరుకి ఇచ్చాం.

పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో వర్షాలు వస్తె హైదరాబాద్‌లో



నాళాలు మునిగి ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. హైదరాబాద్‌లోని మూసి, లెక్ సిటి డెవలప్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. మూసి కాల్వ ఇరు వైపులా నివాసం ఉన్న వారిని బలవంతంగా ఖాళీ చెపిస్తలేము, అలా ప్రచారం చేయడం సరికాదు. మూసి బాధితులకు ప్రత్యమ్నాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఇచ్చి ఆదుకుంటాం.

మూసి బాధితుల పట్ల ప్రతిపక్షాలు, హరీష్‌రావులాంటి నాయకులు రాజకీయం చేస్తున్నారు అది మంచి పద్దతి కాదు. మూసి నీ మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. గత ప్రభుత్వం లో మేము ప్రతి పక్షంలో ఉన్నపుడు సమస్యలపై మాకు నిరసన తెలిపే అవకాశం కూడా ఇవ్వలేదు. గత ప్రభుత్వం లో నిర్వాసితులను లాఠీలతో అణిచి వేశారు, మేము బాధితులను సమన్వయ పరుస్తున్నం.

అధికారం లేదని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. మూసి నిర్వాసిత కుటుంబాల జీవితాలతో ప్రతిపక్షాలు ఆడుకోవద్దు. యావత్ రాష్ట్రంలో హైడ్రా ను స్వాగతిస్తున్నారు. రాబోయే కాలంలో అన్ని చెరువులను రక్షిస్తం. ఏమైనా ఇబ్బందులు ఉంటే చర్చల ద్వారా పరిష్కారం చేద్దాం.

# సాంస్కృతిక రంగానికి పెద్ద పీట

- ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు



**గుంటూరు, మహానాడు:** కవి, గాయకుడు పీవీ రమణకు జాషువా సాహిత్యానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక సాంస్కృతిక శాఖ కవికోకిల జాషువా పురస్కారం అందించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనంద్ బాబు ప్రజా గాయకుడు పి.వి.రమణను తన గుంటూరు క్యాంప్ కార్యాలయంలో అభినందనలు తెలిపి సత్కరించారు. నక్కా ఆనందబాబు మాట్లాడుతూ పి.వి.రమణ గాయకుడిగా, రచయితగా తెలుగు సాహిత్యానికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం రావడం ఆనందదాయకమని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో సాంస్కృతిక రంగానికి పెద్ద పీట వేస్తుందని చంద్రబాబు, పవన్ కల్యాణ్ కళాకారుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గొల్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ గుర్రం జాషువా పురస్కారంతో సత్కరించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. రమణ విద్యార్థి దశ నుండే అభ్యుదయ భావాలతో ముందుకు సాగుతున్నారని భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధిం్నచాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బోరుగడ్డ వెంకటరావు, తెనాలి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రమణను ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు అభినందించారు. గుంటూరు నగరానికి చెందిన ప్రముఖులు అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక గౌరవ అధ్యక్షుడు పి.వి.మల్లికార్జునరావు, భారతీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిగురుపాటి రవీంద్రబాబు, సాంస్కృతి వ్యవస్థాపక అధ్యక్షుడు సర్రాజు బాలచందర్, ప్రఖ్యాత కవి కత్తి పద్మారావు, ప్రముఖ వ్యాపారవేత్త బొమ్మిడాల శ్రీకృష్ణ మూర్తి, ప్రముఖ విద్యావేత్తలు పి.వి.శంకర్రావు, భాష్యం రామకృష్ణ, వీవీఐటి వాసిరెడ్డి విద్యాసాగర్, వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, బాస సంపాదకుడు ఎన్‌జే విద్యాసాగర్, భీం సేనా సేవాదల్ అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, రంగం రాజేష్, బిళ్ళా నాగరాజు, తదితరులు అభినందనలు తెలిపారు.

**సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణంతో పార్టీ అఖిల భారత మహాసభల వరకు పోలిట్ బ్యూరో, కేంద్ర కమిటీకి సమన్వయ కర్త గా ప్రకాష్ కారత్ ఉండాలని సీపీఎం కేంద్ర కమిటీ నిర్ణయించింది.**



## చేసిన అప్పులు, ఖర్చుపై
# శ్వేతపత్రం విడుదల చేయాలి

- నీకు దమ్ముంటే సీబీఐ విచారణకు ఒప్పుకో
- పవన్ క్రిస్టియన్ అని చెప్పి మళ్ళీ సనాతన ధర్మం అని మాట్లాడుతున్నాడు.
- వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి



**వైయస్సార్ జిల్లా,మహానాడు:** రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడుస్తోంది. ఇది ప్రజల ప్రభుత్వం కాదు. ఈవీఎం లా ప్రభుత్వం. అందుకే కింది నుంచి చంద్రబాబు వరకూ దోపిడీకి దిగారు. మేనిఫెస్టో లో సూపర్ 6 అని ప్రజల్ని మభ్యపెట్టి చేతులెత్తేశారు. ఈ వందరోజుల్లో 30వేల కోట్లు అప్పు చేసి ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియదు. చేసిన అప్పులు, ఖర్చుపై శ్వేత పత్రం విడుదల చేయాలి. దీన్ని కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.

ప్రజలు తప్పు చేశాం అని బాధ పడుతున్నారు..పాలిచ్చే ఆవును వదిలి తన్నే గేదెను తెచ్చుకున్నామని బాధపడుతున్నారు. ఓ పక్క దోపిడీ, మరో పక్క వైఎస్సార్సీపీ వారిపై దాడులు. వరదలు నుంచి డైవర్ట్ చేయడానికి ప్రకాశం బ్యారేజ్ బోటు అంటూ ఆరోపించారు. తీరా చూస్తే అది టిడిపి వారి బోటు.

ఆ తర్వాత కాదంబరి అనే మహిళ వ్యవహారం తెచ్చారు. వీళ్ళు ఎన్ని చేసినా ప్రజలు ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోరు. ఇప్పుడు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన టీటీడీ ప్రసిద్ధతను దెబ్బతెస్తున్నారు. ఇలాంటి నీచమైన పాలిటిక్స్ చేసే వారు ప్రపంచంలో ఎక్కడా ఉండరు. నెయ్యి వచ్చింది, టెస్ట్ చేసింది అంతా చంద్రబాబు హయాంలోనే జరిగింది. ఎన్నికల కోడ్ వచ్చాకే టెండర్లు పిలిచారు..సరఫరా కూడా జరిగింది ఆ తర్వాతే. మార్చి 16 నుంచి మా ప్రమేయం లేదు.

తిరుమల, తిరుపతిలో రెండు ల్యాబ్స్ ఉన్నాయి..అక్కడ అన్నీ పరీక్షలు జరుగుతాయి. వాస్తవానికి ఉన్నత పరీక్షల కోసం మైసూర్ CFTRIకి పంపుతారు. కానీ దీన్ని గుజరాత్ NDDBకి పంపారు. ముందురోజు ఈ సంస్థ ప్రతినిధులు టీటీడీ ఈవో శ్యామలరావు కలిశారు. NDDB ప్రస్తుత చైర్మన్ మనీషా, మాజీ చైర్మన్ వర్షా ఇద్దరూ శ్యామలరావును కలిశారు. ఆ తర్వాతే ఈ రిపోర్ట్ వచ్చింది. గూడు పుటానీ చేసి జగన్ పై ఆరోపణలు చేస్తున్నారు.

ఈవో, ముఖ్యమంత్రి వేర్వేరు స్టేట్మెంట్లు ఇచ్చారు. రెండు నెలల తర్వాత ఈ నివేదిక విడుదల చేయడంలో ఆంతర్యమేమిటి..? ఒక కీలకమైన టీటీడీ రిపోర్ట్ టిడిపి ఆఫీసు లో విడుదల చేయడం ఏమిటి .? ఇవన్నీ చూస్తుంటే పెద్ద కుట్ర జరిగింది అని స్పష్టమవుతుంది. హిందువులను జగన్ కు దూరం చేయాలని ఈ కుట్ర పన్నారు. లడ్డూ నే కాదు.. ఏ ఆహార పదార్థాల్లో జంతువుల కొవ్వు కలిపితే రెండు రోజుల్లోనే దుర్వాసన వస్తుందని నిపుణులు చెప్తున్నారు.

కేవలం వైఎస్ఆర్సీపీని దెబ్బతీయాలని ఎన్డీఏ భాగస్వాములు అంతా కలిసి చేసిన కుట్ర. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకే చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. జగన్ దేవుని దర్శనానికి వెళ్తుంటే అడ్డుకుని, మేమెప్పుడు అడ్డుకున్నాం అంటూ బుకాయిస్తున్నాడు. వైఎస్సార్సీపీ వారికి నోటీసులు ఇచ్చి, పోలీసులను పెట్టి అడ్డుకున్నారు.

30 యాక్ట్ పెట్టి వైఎస్సార్సీపీ వారినే ఆదుకుంటారా. ? ఇతర పార్టీల వారు తిరుమల చేరుకున్నా యాక్ట్ అమలు కాదా .? నీకు దమ్ముంటే సీబీఐ విచారణకు ఒప్పుకో. జగన్ ప్రధానికి లేఖ రాశారు..సిట్టింగ్ జడ్జితో విచారణ డిమాండ్ చేశారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు...నీకు బుద్ధి చెప్తారు. నిన్న వైఎస్సార్సీపీ పిలుపు మేరకు ప్రజలు నిన్న దేవాలయాల్లో చంద్రబాబుకు మంచి బుద్ధి రావాలని పూజలు చేశారు.

పవన్ కళ్యాణ్ ...తన ఓనర్ స్క్రిప్ట్ ఇస్తే అప్పుడు బయటకు వచ్చి డ్రామాలు వేస్తాడు. ప్రశ్నిస్తాను అన్నాడు... పిల్లల మిస్సింగ్ అన్నావు. డిప్యూటీ సీఎంగా నువ్వు ఎంత మందిని కాపాడావు .? వరదల్లో కనీసం బయటకు వచ్చావా .? ఓనర్ స్క్రిప్ట్ ఇవ్వగానే బయటకు వచ్చి హంగామా చేశాడు. తాను క్రిస్టియన్ అని చెప్పి మళ్ళీ సనాతన ధర్మం అని మాట్లాడుతున్నాడు. మీ అందరికీ బుద్ధి చెప్పే రోజు వస్తుంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||సోమవారం 30, సెప్టెంబర్ 2024||



## సామాన్యులకు మేలు జరిగేలా
# రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

- అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురి కావొద్దు
- కలెక్టర్ అనుమతితోనే తహశీల్దార్లపై కేసులు నమోదు చేయాలి
- రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్
- తహశీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమావేశం
- ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం
- 33 జిల్లాల తహశీల్దార్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖాముఖి



హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగ పరిచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, బలోపేతం చేసే దిశగా పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సామాన్యులకు, రైతులకు మేలు జరిగేలా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని, ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు చివరి దశకు చేరుకుందన్నారు.

షామీర్ పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో ఆదివారం నాడు 33 జిల్లాల తహశీల్దార్లతో మంత్రిగారు ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు కాపాడే విషయంలో పేదలకు సహాయం అందించడంలో రెవెన్యూ యంత్రాంగం పనితీరు మరింత మెరుగుపడాలని మరింత వేగం పెరగాలని అన్నారు.

ఒక్క అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణలకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది పూర్తిగా సహకరించాలి, వారి సమస్యలను పరిష్కరించాలి. రెవెన్యూ ఉద్యోగులు మరింత పట్టుదలతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారులను గుర్తించడంలోను, వారికి సంక్షేమ పథకాలను అందించడంలోను రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనది. అందులో తహశీల్దార్ల పాత్ర అతి ముఖ్యమైనది. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుంది. ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని అన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందా, లేదా అని ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఉద్యోగులకు సూచించారు.

రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులు, పేదలు, సామాన్యులకు వీలైనంత మేరకు చేయగలిగినంత సహాయం చేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా పేదసామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటుంది. వీధి విధానాలు రూపొందిస్తుంది. దానికి అనుగుణంగానే క్షేత్రస్థాయిలో తహశీల్దార్లు పని చేయాలి.

కలెక్టర్ నుండి అనుమతి తీసుకున్న తర్వాతే తహశీల్దార్ల మీద కేసులు నమోదు చేసేలా రాష్ట్ర డీజీపితో చర్చించి త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కోసం హైదరాబాద్ లో ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

గత ప్రభుత్వం హడావుడిగా మండలాల సంఖ్యను పెంచింది కానీ, దానికి తగినట్టుగా కార్యాలయాలను ఏర్పాటు చేయలేదని, చేసిన వాటిలో మౌళిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదని అవసరమేరకు సిబ్బందిని కూడా నియమించలేదని వీటిని దృష్టిలో పెట్టుకుని తహశీల్దార్ల కార్యాలయాలలో మౌళిక వసతులను కల్పించడంతో పాటు రెగ్యులర్ స్టాఫ్, పదోన్నతులు, కోర్టు ఖర్చులు, అద్దె భవనాలు, అద్దె వాహన బకాయిలతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహశీల్దార్ల బదిలీలపై ఉద్యోగ సంఘాలతో చర్చించి త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రభుత్వానికి అత్యంత కీలకమైనదని ఈ శాఖ బాగా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. దాదాపు ఐదు సంవత్సరాలనుంచి పెండింగ్ లో ఉన్న 300 మంది ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్మెంట్ ఫైళ్లను మంత్రి క్లియర్ చేశారని వెల్లడించారు.

సుదీర్ఘంగా జరిగిన ఈ సమేవేశంలో దాదాపు రెండు గంటలపాటు వివిధ జిల్లాలనుంచి వచ్చిన తహశీల్దార్లు గత ప్రభుత్వంలో ఎదురైన సమస్యలను వాటి వల్ల ప్రజలు ఎదురుకొన్న ఇబ్బందులను భవిష్యత్తులో ఏ విధంగా చేస్తే బాగుంటుందని పలు అంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించారు.

ఈ సమావేశంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు ఐఏఎస్, ట్రెసా అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మీరు ముస్లిం- క్రైస్తవుల మిశ్రమం..
# మీలో కొంచెం కూడా గాంధీ లేదు

- మీ తాత గాంధీ కాదు...ఆయన ఫిరోజ్ ఖాన్
- మీరు గాంధీ కుటుంబానికి చెందినవారు కాదు
- మహాత్మా గాంధీ మనవడికి రాహుల్ గాంధీ రాసిన లేఖ?




దీనిలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ గాంధీజీని ఆర్ఎస్ఎస్ చంపింది కాబట్టి ఆయన వచ్చి BJPకి వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని అన్నారు.

(దీనిపై గాంధీజీ మునిమనవడు శ్రీకృష్ణ కులకర్ణి స్పందిస్తూ రాహుల్ గాంధీకి ఈ బహిరంగ లేఖ రాశారు, దానిని ఆయన ప్రజల్లోకి కూడా పంపారు.)

ప్రియమైన రాహుల్ గాంధీ జీ...

మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ నా ముత్తాత. అతను శ్రీ నాథూరామ్ గాడ్సే చేత హత్య చేయబడ్డాడు. అనేక పరిశోధనలు మరియు కమిషన్లు ఈ కేసును పరిశోధించాయి. గాంధీ హత్య కేసులో ఆర్ఎస్ఎస్‌ను ఎవరూ ఇరికించలేదు. ఆర్ఎస్ఎస్‌ని కూడా బాధ్యులను చేయలేదు.

నాథూరామ్ గాడ్సేకి మరణశిక్ష నుంచి విముక్తి కల్పించాలని మా తాత దివంగత రాందాస్ గాంధీ అప్పటి హోంమంత్రి సర్దార్ పటేల్ జీకి లేఖ రాశారు.

మీ సమాచారం కోసం, 1969లో రాందాస్ గాంధీ ముంబైలో జీవితాన్ని వదులుకుంటున్నప్పుడు, శ్రీ నాథూరామ్ గాడ్సే తమ్ముడు శ్రీ గోపాల్ గాడ్సే ఆయనను కలిశారని మీకు తెలియజేస్తున్నాను.

ఈ సమస్య పూర్తిగా గతం.. మరి.. నా కుటుంబం దాన్నుంచి వెళ్లిపోయింది.

కాంగ్రెస్ మరియు మీ శ్రేయస్సు కోరుకునే వారు గాంధీ పేరును, ఈ అంశాన్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానేయాలని మీ ప్రజలకు నా వినయపూర్వకమైన సూచన.

మీరంతా.. దయచేసి వివిధ కమీషన్ల నిర్ణయాలను ఆమోదించే ఉదారత చూపండి.

ఆర్ఎస్ఎస్ గాంధీని చంపిందని చెప్పటం అంటే సిక్కులు మీ అమ్మమ్మను చంపారని చెప్పడం అబద్ధం, ఎందుకంటే సిక్కులందరూ ఇందులో పాల్గొనలేదు.

మీరు గాంధీ కుటుంబానికి చెందినవారు కాదు. మీ కుటుంబం మరియు మీరు భారత దేశంలో గాంధీ పేరును చాలాకాలంగా దేశాన్ని మోసం చేయడానికి ఉపయోగిస్తున్నారు. మరియు ఏడెనిమిది దశాబ్దాలుగా దేశాన్ని మోసం చేశారు.

మీ కుటుంబం వారి అవకాశవాద విధానంలో భాగంగా నా ముత్తాత ఇంటిపేరును దుర్వినియోగం చేసింది. ఇప్పుడు మీరు మీ నిజమైన గుర్తింపును దేశానికి తెలియజేయాలి మరియు గాంధీ పేరును ఉపయోగించడం మానేయండి.

మీ తాత గాంధీ కాదు...ఆయన ఫిరోజ్ ఖాన్.. జునాగఢ్‌కు చెందిన గుజరాతీ పఠాన్ 'నవాబ్ ఖాన్' కొడుకు.. నవాబ్ ఖాన్ భార్య పార్సీ.. ఇస్లాం మతంలోకి మారారు.

మీ అమ్మమ్మ ఇందిరాజీ కూడా ముస్లిమే.. ఎందుకంటే.. ఫిరోజ్ ఖాన్‌ని పెళ్లి చేసుకోవడానికి ఇస్లాం మతంలోకి మారారు.

మీరు ముస్లిం, క్రైస్తవుల మిశ్రమం.. మీలో కొంచెం కూడా గాంధీ లేదు.

నేను దీన్ని పబ్లిక్ చేస్తున్నాను.. కాబట్టి.. మీరు మా నిజమైన గాంధీ కుటుంబం నుండి లేదా భారతదేశ ప్రజల నుండి ఎవరినీ మోసం చేయలేరు".

మీరు నా కుటుంబం పేరును ఉపయోగించడం మానేసి, మీ నిజమైన మతం/కుల గుర్తింపును అంగీకరిస్తారని నేను ఆశిస్తున్నాను. అలాగే, దేశాన్ని మోసం చేసే ప్రయత్నాన్ని ఆపడం ద్వారా దేశానికి క్షమాపణలు చెప్పే పెద్ద మనసును మీరు చూపిస్తారు.

- శ్రీ కృష్ణ కులకర్ణి

జై హింద్.. వందేమాతరం







# వైద్యులు ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాలి

- బ్లడ్ షుగర్స్‌పై అప్రమత్తత అవసరం
- రోగులకు నేరుగా సేవ చేయడమంటే ఇష్టం
- మణిపాల్ హాస్పిటల్స్ ఆత్మీయ సమావేశంలో డాక్టర్ పెమ్మసాని

విజయవాడ, మహానాడు:

వైద్యులు ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవుతూ ఉండాలి. బ్లడ్ షుగర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తుండాలి. వ్యాధులు ఒకదానికి మరొకటి అనుసంధానమై ఉంటాయి. వీటిని ఎదుర్కోవడంలో వైద్యులు ముందుండాలని రూరల్ డెవలప్ మెంట్, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో మణిపాల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెమ్మసాని మాట్లాడారు. ప్రస్తుత రోజుల్లో బ్లడ్ షుగర్స్ పెరిగిపోయాయని, ఈ వ్యాధి రాక ముందే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు వైద్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని పెమ్మసాని చెప్పారు.

అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశానికి తనను ఆహ్వానించిన మణిపాల్ ఆస్పత్రి యాజమాన్యానికి ఈ సందర్భంగా పెమ్మసాని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మణిపాల్ యాజమాన్యం, వైద్యులు పాల్గొన్నారు.

# విశాఖలో సీబీఐ దాడులు.. ఐదుగురు సైబర్ నేరగాళ్ల అరెస్ట్

విశాఖపట్నం, మహానాడు:

ఢిల్లీలో నమోదైన సైబర్ నేరాల కేసుల్లో నిందితులుగా ఉన్న విశాఖకు చెందిన ఐదుగురిని సీబీఐ అరెస్టు చేసింది. విశాఖ నగరంలోని ఎండాడలో నివాసం ఉంటున్న అక్షయపత్వాల్, ధీరజ్‌జోషి, హిమాన్షుశర్మ, పార్త్‌బాలి, పి.నవీన్‌చంద్ర పటేల్ స్థానిక బిర్లాజంక్షన్ వద్ద ఉన్న ఓ కాల్‌సెంటర్‌లో పని చేస్తున్నారు. వీరు కొంతకాలంగా ఆన్‌లైన్‌లో మోసాలకు పాల్పడుతూ.. పలువురి నుంచి డబ్బు కాజేస్తున్నారు. దీంతో సీబీఐ.. ఇతర రాష్ట్రాల పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడులు చేసి వీరిని అదుపులోకి తీసుకుంది.

నిందితుల నుంచి ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ హార్డ్‌డిస్క్‌లు, కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుంది. ఐదుగురు నిందితులను కోర్టులో హాజరుపరిచారు. తర్వాత వారిని సీబీఐ తన కస్టడీలోకి తీసుకుంది. నగరంలో ఉన్న పలు కాల్‌సెంటర్లలోనూ తనిఖీలు నిర్వహించి, మరి కొందరిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.




- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

# ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది

నందిగామ, మహానాడు:

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సౌమ్య శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని చెరువు కొమ్ముపాలెం, కొత్త బెల్లం కొండ వారి పాలెం, పెద్దవరం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ. 35 లక్షల రూపాయల సీసీ రోడ్లు, డ్రైన్స్ పనులకు శంకుస్థాపన చేశారు.

క్రక్స్ బయోటెక్ కంపెనీ వారి సహకారంతో కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో మంచినీటి వాటర్ ప్లాంట్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ఏర్పాటు నిర్మాణానికి ముందుకొచ్చిన క్రక్స్ యాజమాన్యం వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అన్నివర్గాల ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా, ఇచ్చిన ప్రతి హామీని, మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. చెరువుకొమ్ముపాలెం గ్రామంలో వైఎస్ఆర్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన గ్రామ ఎంపీటీసీ చిలకమ్మ నాగుల్ నాయక్, కొండా నాయక్, వెంకటరమణ నాయక్, సైదాలను పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



# తిరుమల జోలికి వెళ్లొద్దు

దాదాపు యాభై సంవత్సరాల క్రితం, పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన సంఘటన. పెరుగుతున్న భక్తుల రద్దీని తట్టుకుని మంచి దర్శనం కల్పించడానికి తితిదే ఎప్పుడూ ఏవో ప్రణాళికలు రచిస్తూనే ఉంటుంది. అలా ఒకసారి పౌర సంబంధాల అధికారి మరియు దేవస్థానం సభ్యుల కలిసి ఒక పథకం ఆలోచించారు.


మామూలుగా జయవిజయులను దాటి స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులు మరలా అదే దారిలోనే బయటకు రావడం ఆనవాయితీ. అలా కాకుండా అర్ధమండపం యొక్క ప్రక్క గోడలు తొలగించి అక్కడ ద్వారములు తెరిస్తే, వాటినుండి దర్శనం చేసుకున్న భక్తులు కుడిఎడమలకు వెళ్ళవచ్చు. దీనివల్ల భక్తుల రద్దీని భరించవచ్చు. ఇది అమలు చెయ్యాలనుకున్న ప్రతిపాదన.

దీని గురించి లోతుగా చర్చించి నలభై లక్షల వ్యయంతో అమెరికా నుండి కటింగ్ మెషిన్ ను కొనుగోలు చెయ్యాలని నిర్ధారించారు. ఇదంతా విని అక్కడే ఉన్న శ్రీ గణపతి స్థపతి గారి మనస్సు కలతపడింది. మనస్సులోని బాధ మోహంలో కొట్టొచ్చినట్టు కనబడుతోంది. అక్కడే ఉన్న ఒక మంత్రి దీన్ని గమనించారు. స్వయంగా స్థపతి గారినే, "ఎందుకు స్థపతి గారు మౌనంగా ఉన్నారు? ఈ నిర్ణయం మీకు సమ్మతమే కదా?" అని అడిగారు.

"నా అభిప్రాయాల్ని నేను చెప్పవచ్చునా?" అని అడగగా, సరే అన్నట్టు తలూపారు మంత్రిగారు. దేవాలయ ఆగమ పద్ధతులను అనుసరించి వేలఏళ్ళ క్రితం ఆగమ శాస్త్రంలో ఉద్ధండులైన మహాత్ముల చేత కట్టబడింది ఈ దేవాలయం. గర్భాలయం ముందర ఉన్న అర్థ మండపం పరమ పవిత్రమైనది. దారికోసమని ఆ మండపం గోడలను కూల్చడం సరైన పని కాదు. అలా జరిగిన పక్షంలో వేంకటేశ్వర స్వామివారి పవిత్రత, శక్తికి ఆటంకం ఏర్పడవచ్చు. ఈ పడగొట్టే ప్రణాళికను ఆపేయడం మంచిది అని ధైర్యంగా చెప్పారు.

సభ్యులందరూ ఈ కొత్త ఆలోచనని అప్పటికే ఏకగ్రీవంగా ఆమోదించడంతో, స్థపతి గారి మాటలను పట్టించుకోలేదు. దిన్ని కార్యరూపంలోకి తీసుకురావడానికి పనులన్నీ అక్కడే జరిగిపోయాయి. ఇక చేసేదిలేక అందరి బలవంతం పైన స్థపతి కూడా సంతకం పెట్టవలసి వచ్చింది. అప్పటినుండి స్థపతి గారి మనస్సు ప్రశాంతతను కోల్పోయింది. గుండె బరువెక్కగా అక్కడినుండి వెళ్ళిపోయారు. దీన్ని ఎలాగైనా ఆపాలని పరి పరి విధాల ఆలోచిస్తున్నారు. ఈ సమయంలో సాక్షాత్ పరమేశ్వర స్వరూపుడైన పరమాచార్య స్వామివారు తప్ప ఎవరూ సహాయం చెయ్యలేరని నిర్ణయించుకున్నాడు. వెంటనే మహాస్వామివారి వద్దకు పరుగులు తీసాడు.

కార్వేటి నగరం చేరేటప్పటికి ఉదయం అయ్యింది. బాధపడిన మనస్సుతో పరమాచార్య స్వామివారిని దర్శించగానే కళ్ళ వెంట అదేపనిగా నీరు వస్తోంది. మహాస్వామివారు వేళ్ళను నుదుటిపై మూడు నామాలవలె చూపిస్తూ, "అక్కడి(తిరుమల) నుండే వస్తున్నావా?" అని అడగడంతో కాస్త కుదుటపడ్డాడు.



"అవును" అని మహాస్వామి వారితో తన బాధనంతా చెప్పుకుందామని నోరుతెరవగానే, చేతి సైగ ద్వారా ఆగమన్నారు స్వామివారు. "ఇప్పుడు ఏమి చెప్పాల్సిన అవసరం లేదు. ముందు వెళ్లి ఏమైనా తిను". తల్లి ప్రేమకంటే గొప్పది ఇంకేదైనా ఉంది అంటే అది పరమాచార్య స్వామీ వారి కరుణ మాత్రమె. ఎందుకంటే ఆ తల్లిప్రేమకు మాత్రమే తెలుసు స్థపతి రెండు రోజులుగా ఏమీ తినకుండా మదనపడుతున్నాడని.

మఠసేవకుణ్ణి పిలిచి, "ఏదైనా హోటలుకు తీసుకుని వెళ్లి కడుపునిండా ఆహారం పెట్టించు" అని స్థపతితో పాటు పంపారు. ఆ సమయంలో కేవలం ఒక్క హోటల్ మాత్రమే తెరచి ఉంది. హోటల్ ఓనరుతో స్థపతి గారికి పెట్టిన ఆహారానికి పరమాచార్య స్వామివారు డబ్బు కడతారు అని చెప్పగా, "పరమాచార్య స్వామివారు పంపిన వారికి ఆహారం ఇవ్వడం నా పూర్వజన్మ సుకృతం" అని సిద్ధంగా ఉన్న వివిధ రకాలైన ఆహార పదార్థాలను వడ్డించారు.

తిన్న తరువాత వెళ్లి పరమాచార్య స్వామీ వారి ఎదుట నిలబడ్డారు. "ఇప్పుడు చెప్పు" అని స్థపతి చెప్పిన విషయాలను మొత్తం విని,, "అలా గోడలను తొలగిస్తే ఏమవుతుంది?" అని అడిగారు.

"తిరుమల ఆలయంలో ఏ మార్పు అయినా పరమాచార్య స్వామివారికి చెప్పిన తరువాతనే అమలుపరుస్తారు. కాని ఇప్పుడు ఈ విషయాన్ని మీకు చెప్పలేదు. అర్ధ మంటపాన్ని కదిలిస్తే మునుపటిలాగా వేంకటాచలపతి యొక్క దివ్యశక్తి జనులకు ప్రసరించదు. బహుశా వారి నిర్ణయాన్ని మీకు తెలపడానికి వారు ఇక్కడకు రావచ్చు. అప్పుడు మీరు దీనికి అనుమతి ఇవ్వవలదు" అని పరమాచార్య స్వామీ వారిని ప్రార్థించాడు. మానవజాతినే ఉద్ధరించడానికి ఈ భువిపై అవతరించిన మహాస్వామివారు తమ చల్లని చిరునవ్వుతో, "అంతా నీవు అనుకున్నట్టుగానే జరుగుతుంది. చింత వలదు" అని అభయమిచ్చారు. కొద్దిగా మనోవేదన తగ్గడంతో స్థపతి అక్కడినుండి వచ్చేశారు. బాగా అలసిపోవడం వల్ల ఆ రాత్రి బాగా నిద్రపట్టింది. ఎవరో తనని నిద్రలేపుతునట్టు అనిపించడంతో హఠాత్తుగా అనిపించసాగింది.

భయంతో లేచి చూస్తే అక్కడ ఎవరూ లేరు. కాని తన అలసట బాధ అంతా తిరిపోయి, చాలా ఉల్లాసంగా అనిపించింది. వెంటనే అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఇంటికి పరిగెత్తాడు. గేటు దగ్గర ఉన్న సెక్యురిటి గార్డు స్థపతి గారిని గుర్తుపట్టి ఆశ్చర్యంతో ఇంత ఉదయం రావాల్సిన పనేమితని అడిగాడు. వెంటనే తానూ ముఖ్యమంత్రి గారిని కలవాలని చెప్పారు.

ముందస్తు సమాచారం లేనందున అతను అందుకు ఒప్పుకోలేదు. కాని, తిరుపతి గణపతి స్థపతి అంతే ఎవరో అందరికి తెలిసినదే కాబట్టి వారి కోరికను మన్నించడానికి ఒక అధికారి సమాయత్తమయ్యాడు. "అయ్యా, ఒక పని చేద్దాం. సరిగ్గా నాలుగున్నరకి కాఫీ తాగడానికి ముఖ్యమంత్రి గారు కిందకు వస్తారు. కిందకు వచ్చి హాలులోకి వెళ్ళేటప్పుడు, వారు మిమ్మల్ని చూస్తే సమస్య లేదు. లేదంటే మీరు ఉదయం దాకా ఆగవలసిందే" అని చెప్పాడు.

పరమాచార్య స్వామివారు ఖచ్చితంగా దారి చూపిస్తారు అనే నమ్మకంతో, స్థపతి గారు అక్కడ నిలబడ్డారు. ముఖ్యమంత్రి గారు మెట్లు దిగుతూ వాకిట్లో నిలబడ్డ స్థపతిని చూశారు. "ఏంటి గణపతి ఇంత ఉదయాన్నే?" అని అడిగి, లోపలి రమ్మన్నారు.

"తిరుమల దేవాలయానికి ప్రమాదం" అంటూ మొదలుపెట్టి మొత్తం జరిగిన విషయాన్నంతా చెప్పారు. స్థపతి చెప్పిందంతా విన్న తరువాత ముఖ్యమంత్రి గారి ముఖంలో కోపం కనపడింది. వెంటనే దేవాలయ వ్యవహారాలు చూసే మంత్రిని సంప్రదించారు. "మొన్న తిరుమలలో ఏం జరిగింది?" అని అడిగారు. "ఓహ్ అదా! మీతో ఆ విషయం మాట్లాడుదామనే మొత్తం వివరాలతో సిద్ధం అవుతున్నాను" అని బదులిచ్చారు మంత్రిగారు.

ముఖ్యమంత్రి గారు కోపంతో "నేను అడిగింది ఏమి జరిగింది అని మాత్రమె?" ఈసారి ప్రశ్న చాలా సూటిగా వచ్చింది. మొత్తం తమ ప్రణాలికను వివరించారు మంత్రిగారు. ఇంకా ఏదో చెప్పబోయేంతలో,

"ముందు నేను చెప్పేది విను. వెంకన్న జోలికి పోకండి" అని నిక్కచ్చిగా చెప్పారు. తిరుమల వేంకటేశ్వర స్వామీవారి విషయాల్లో అనవసరంగా తలదూర్చకండి అని చెప్పి సంభాషణ అక్కడితో ముగించారు. స్థపతి ని పంపుతూ, "తిరుమలకు ఏమీ జరగదు. నువ్వు నిశ్చింతగా వెళ్ళు" అని భరోసా ఇచ్చారు. పెద్ద బరువు దింపుకుని చాలా ఉత్సాహంగా తిరుగు ప్రయాణమయ్యారు స్థపతి. తనను నిద్ర నుండి లేపి, ఈ సమయంలో ముఖ్యమంత్రి గారిని కలిసి, ఇంత పెద్ద సమస్యకు పరిష్కారాన్ని చూపించింది ఏదో ఒక అదృశ్య శక్తి అని గ్రహించాడు.

వెంటనే పరమాచార్య స్వామివారి పలుకులు చెవిలో వినబడ్డాయి. "అంతా నువ్వు అనుకున్నట్టుగానే జరుగుతుంది" అన్న మాటలు గుర్తుకురావడంతో ఒక్కసారిగా ఒణుకు ప్రారంభమై ఒళ్ళు గగుర్పాటుకు గురైంది. వరుసగా జరిగిన ఈ సంఘటనలన్నీ కేవలం మహాస్వామివారు ఆశీస్సుల వలన మాత్రమె అని తలచి ఆ ఉషోదయ సమయంలో స్వామివారిని తలచుకుని పులకించిపోయాడు.

- "కంచి మహానిన్ కరుణై నిళగల్" నుండి

జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 30, సెప్టెంబర్ 2024 ||

## వైద్యం కోసం రూ.6 లక్షలు మంజూరు

- లబ్ధిదారుకి పంపిణీ చేసిన మంత్రి మనోహర్



తెనాలి, మహానాడు: మండలంలోని చావావారి పాలెం గ్రామానికి చెందిన బొడ్డు కిరణ్ బాబు ఎంతోకాలంగా అరుదైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నాడు. వ్యాధికి శస్త్ర చికిత్స హైదరాబాద్‌లో కూడా అందుబాటులో లేని క్రమంలో బెంగుళూరులో వెళ్ళాల్సి ఉంది. ఆ కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేశారు. ఆ నిధి నుంచి ఆరు లక్షల రూపాయలు మంజూరు అయింది. చెక్కుకు మంత్రి నాదెండ్ల మనోహర్ ఆ కుటుంబానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటువంటి క్లిష్ట మైన వైద్యసేవల కోసం ఇబ్బంది పడుతున్న వారు తమ దృష్టికి తీసుకురావాలని, ఆర్థిక సహకారం అందించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.




పల్నాడు జిల్లా, నరసరావుపేటలో 'ప్రపంచ హృదయ దినోత్సవ' కార్యక్రమం ఘనంగా జరిగింది. మహాత్మా గాంధీ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కే నడక కోడెల స్టేడియం నుండి పెద్దచెరువు, మల్లమ్మ సెంటర్ మీదుగా కోడెల స్టేడియం వరకు సాగింది. కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభంగా స్వామి వారి నిత్య కల్యాణం

సింహాచలం, మహానాడు: దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## హైడ్రా పేరుతో కూల్చివేతలు సమంజసం కాదు

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మహానాడు: ప్రజలు హైడ్రా వల్ల భయాందోళనలకు గురవుతున్న నేపథ్యంలో మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్, వినాయక్ నగర్ మౌలాలి డివిజన్లలో తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ శేఖర రెడ్డి పర్యటించి, ప్రజలకు భరోసా కల్పించారు. హైడ్రా అధికారులు ఎప్పుడొచ్చి కూల్చేస్తారో తెలియక శంకరయ్య కాలనీ, సింహాద్రి నగర్ ఎన్ .ఎం.డి.సి కాలనీ శివానంద నగర్, తదితర కాలనీల ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఏమన్నారంటే... గత .30 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకుని, మున్సిపల్ పర్మిషన్లు, రిజిస్ట్రేషన్లు అన్ని విధాల పన్నులు కడుతున్నప్పటి హైడ్రా పేరుతో కూల్చివేయడం సమంజసం కాదు. ప్రజల పక్షాన నిలబడి ఎంతవరకైనా పోరాటం చేస్తా,



అవసరమైతే సుప్రీం కోర్టు వరకు వెల్తాం. ఒక్క ఇల్లును కూలనివ్వనని అన్నారు. ఈ సమస్య ఏ ఒక్కరిదీ కాదని, మొత్తం మల్కాజిగిరి ప్రజల సమస్య అని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను గాలికి వదిలేసి అనవసర కార్యక్రమాలు చేస్తోంది. ఆరు గ్యారంటీలను అటక ఎక్కించి దృష్టి మలచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. ప్రజలకు అండగా ఉంటా. ఎటువంటి ఆందోళనకు గురికావొద్దు. ప్రజలు భయాందోళనతో నిద్రలేని రాత్రులు గడుపుతూ అనారోగ్యాల పాలవుతున్నారు. ప్రభుత్వం అంటే ప్రజల కోసం ప్రజా క్షేమం కోసం పని చేయాలి. అలా కాకుండా వారిని ఆవేదనకు గురి వారి సంక్షేమాన్ని, శ్రేయస్సును కాల రాయడం భావ్యం కాదు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఇల్లు కట్టుకొన్ని అన్ని అనుమతులు తీసుకొని నిర్మించుకున్న ఇల్లని ఒక్కసారిగా నేలమట్టం చేయడం దుర్మార్గం. ప్రజలు పడుతున్న అవస్థలు, మానసిక క్షోభను చూసి చాల భాద కలిగింది. వారందరికీ అండగా ఉంటా అని తెలిపారు.



జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి గారి పార్థీవదేహానికి నివాళులు అర్పించిన సీఎం.

## వైసీపీ నేతలు అడుగుపెట్టిన ఆలయాల్లో గో మూత్రంతో శుద్ధి!

- ఏపీలో తిరుమలపై దుష్ప్రచారం
- మండిపడ్డ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి

విజయవాడ, మహానాడు: వైసీపీ నేతలు అడుగుపెట్టిన ఆలయాల్లో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గో మూత్రంతో శుద్ధి చేశారు. లబ్బీపేట వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామి, అడ్డూరి శ్రీరామ్, చైతన్య శర్మ, తదితరులు శుద్ధి చేశారు. ఈ సందర్భంగా కుమార స్వామి ఏమన్నారంటే... వైసీపీ నేతలు వెళ్ళిన దేవాలయాల్లో గోవింద నామస్మరణతో గో మూత్రంతో శుద్ధి చేశాం. హిందువులు మనోభావాలు దెబ్బ తినేలా జగన్ పాలన సాగింది.

నెయ్యి కల్తీ మొత్తం వారి హయాంలో సాగింది. ఇప్పుడు దెయ్యాలు వేదాలు వల్లించిన విధంగా ప్రక్షాళన అంటూ వైసీపీ రాజకీయం చేస్తోంది. అన్యమతస్తులకు తిరుమలపై అధికారాలను కట్ట పెట్టారు. క్రైస్తవ మతం తీసుకున్నావు .. తప్పు లేదు. కానీ హిందు సంప్రదాయాలను మంట కలిపే విధంగా పాలన చేశారు. నెయ్యి ని కల్తీ చేసి.. లడ్డూకి వాడి అపవిత్రం చేశారు. జగన్ చేసిన పాపాలు నేడు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి.

గోవులు కలుషిత ఆహారం తిని కలుషిత నెయ్యి ఇచ్చిందని వాగుతున్నారు.

గోమాత గడ్డి తిని పాలు ఇస్తే... అన్నం తినే వైసీపీ వారు మాత్రం విషం చిమ్ముతున్నారు. వైసీపీ వాళ్ళ రాజకీయాలు



చూసి గోవులు కూడా కన్నీరు పెడుతున్నాయి. నీచమైన పనికి పాల్పడి.. కూడా ఇంకా ఆలయాల ప్రక్షాళన అనడం సిగ్గుచేటు. తప్పకుండా కల్తీ నెయ్యి ఘటన వెనుక ఎవరు ఉన్నా శిక్షించాలి. అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ.. ఐదేళ్ళ జగన్ పాలనలో తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. లడ్డూ తయారీలో నెయ్యి కల్తీ అనేది స్పష్టం. నేలకు ముక్కు రాసి జగన్, ఆనాటి టీటీడీ చైర్మన్ లు క్షమాపణ చెప్పాలి. తప్పు చేసి కూడా ఎదురుదాడి చేయడం సిగ్గుచేటు. మళ్ళీ ఆలయాల్లో కార్యక్రమాలు పేరుతో రాజకీయం చేయడం సిగ్గు చేటు. వాళ్ళు రాజకీయం కోసం ఆలయాలను కూడా అపవిత్రం చేశారు. మేం అదే ఆలయాల్లో శుద్ధి కార్యక్రమాలు చేశాం. ఇప్పుడు అయినా చేసిన తప్పు కు వారంతా స్వామి వారికి క్షమాపణ లు చెప్పాలి. కల్తీ నెయ్యి వ్యవహారంలో పాత్రధారులు ను కఠినంగా శిక్షించాలి.

## పిడుగుపాటుకు దంపతుల మృతి!

- కుమారుడికి గాయాలు
- రెండు పశువులు మృతి
- గంగంపల్లి తండాలో ఘటన
- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం
- కలెక్టర్ టీఎస్ చేతన్ వెల్లడి



పుట్టపర్తి, మహానాడు: గోరంట్ల మండలం గంగంపల్లి మజరా దిగువ గంగంపల్లి తండాలో ఆదివారం ఉదయం పిడుగుపాటుకు ఒకే కుటుంబంలో ఇద్దరు మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కలెక్టర్ టీఎస్ చేతన్ వెంటనే స్పందించి పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ, గోరంట్ల తహశీల్దార్ మారుతి, సీఐ శేఖర్, పశుసంవర్ధక శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. క్షేత్రస్థాయిలో జరిగిన వాస్త వాలపై నివేదికను అందజేయాలని ఆదేశించారు. అలాగే సంఘటనలో గాయపడిన వ్యక్తిని వైద్య చికిత్స నిమిత్తం తీసుకెళ్లవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు.

పిడుగుపాటుకు దశరథ్ నాయక్ (48), దేవి బాయి (45) మృతి చెందారు. వీరి కుమారుడు జగదీష్ నాయక్ (27) గాయాల పాలవడంతో వారిని మెరుగైన వైద్య చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి అధికారులు తరలించారు. మృతులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు చొప్పున పరిహారం కొరకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని కలెక్టర్ తెలిపారు. గాయపడిన వ్యక్తికి రూ.50, 000లు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నట్టు తెలిపారు. అలాగే ఇదే సంఘటనలో రెండు ఆవులు కూడా మరణించాయి. ఒక్కొక్క ఆవుకు రూ.37,500 చొప్పున అందజేస్తామన్నారు. బాధిత కుటుంబాలకు కలెక్టర్ తన సంతాపాన్ని తెలిపారు. ప్రభుత్వపరంగా అవకాశాలు ఉన్న మేరకు కుటుంబాలను ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## పూడిమడక తీరంలో మరబోటు దగ్ధం!

- సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్న మత్స్యకారులు

విశాఖపట్నం, మహానాడు: పూడిమడక సముద్ర తీరంలో మెకనైజ్డ్ బోటు ఇంజన్లో మంటలు చెలరేగడంతో దగ్ధమైంది. బడే సూర్యనారాయణకు చెందిన ఐఎన్డీ ఏపీ వీ5 ఎంఎం 294 నెంబర్ గల మెకనైజ్డ్ బోటు విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ నుండి వేటకు వెళ్ళింది. శనివారం వేట సాగించాక ఆదివారం తెల్లవారుజామున చేపల వేటకు సముద్రంలో వల వేసే సమయంలో ఒకసారిగా ఇంజన్ నుండి మంటలు చెలరేగాయి. బోటులో ఉన్న ఏడుగురు మత్స్యకారులు ఆ మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అయితే, మంటలు ఆరకపోవడంతో వారంతా సముద్రంలోకి దూకి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొంటూ ఈదుకొంటూ వస్తున్న సమ యంలో 683 నెంబర్ గల శ్రీనివాసరావుకు చెందిన బోటు తారసపడడంతో ఆ బోటు ఎక్కి ఆదివారం ఉదయం వారంతా ఫిషింగ్ హార్బర్ కు చేరుకున్నారు. విషయం తెలియగానే ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అధికారులు, పోలీసులతో మాట్లాడి మత్స్యకారులకు చేయూత ఇవ్వాలని కోరారు.

ఒడ్డుకు చేరుకున్న మత్స్యకారుల్లో జి.ఎల్లాజీ, జి.రాము, బి.ధనరాజు, ఆర్.ఎర్రయ్య, గరికిన ఎల్లాజీ, పి.వీరాస్వామి, సీహెచ్ నల్లోడు ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మరపడవల సంఘం





ప్రధాన కార్యదర్శి సురపతి నర్సింగరావు మీడియాతో మాట్లాడుతూ బోటు ఇంజన్లో మంటలు చెలరేగుతున్న సమ యంలో ప్రమాదాన్ని పసిగట్టిన మత్స్యకారులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని సముద్రంలోకి దూకి మరో బోటులో సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారని తెలిపారు. బోటు ఓనర్, మత్స్యకారులకు ప్రభుత్వం తగు న్యాయం చేయా లని కోరారు. కాలిపోయిన బోటుకు పరిహారం వెంటనే ఇవ్వాలని అన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని మత్స్యశాఖ, అధి కారుల దృష్టికి తీసుకువెళ్లామని వివరించారు. బోటు ఖరీదు 35 నుండి 36 లక్షలు ఉంటుందని అది అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మరపడవల సంఘం ఉపాధ్యక్షుడు గరికిన పరుశురాం, కార్యదర్శులు ఎస్. గురుప్రసాద్, మున్నం బాలాజీ, 37వ వార్డు జనసేన అధ్యక్షులు గరికిన రవి, ఎమ్మెల్యే ప్రతినిధి మద్దాడ భాను తదితరులు పాల్గొన్నారు.

## ఆదిశంకరాచార్య - స్వామి వివేకానంద

మనకు, మనదేశానికి బుద్ధుడు, సాయిబాబా కాదు కావాల్సింది. మనకు బుద్ధుడు, సాయిబాబా ఆదర్శ పురుషులు కాదు, కాకూడదు.

ఆదిశంకరాచార్య, స్వామి వివేకానంద ఈ ఇద్దరూ మనదేశానికి కావాల్సిన మహనీయులుబీ మహాశక్తులు. ఆదిశంకరాచార్య, స్వామి వివేకానంద మనకు ఆదర్శ పురుషులు.

బుద్ధుడివల్ల సనాతనానికి, ఈ మట్టికి, సమాజానికి, సగటు మనిషికి జరిగిన మంచి అంటూ ఏదీ లేదు. "ఎవ్వరూ బుద్ధుడి (మాట)ని ఆలకించ (విన) లేదుబీ అందువల్లే బౌద్ధం వచ్చింది" అని జిడ్డు కృష్ణమూర్తి (1981లో) సరిగ్గా చెప్పారు. ప్రపంచం మొత్తం మీద బుద్ధుడు, బౌద్ధం గరించి ఇంత గొప్పగా, ఇంత సరిగ్గా మరెవ్వరూ ఇంత వరకూ చెప్పలేదు. బుద్ధుడు తన ప్రత్యక్ష శిష్యులకే ప్రయోజనకారి కాలేదు.

బుద్ధుడివల్ల ఏ మాత్రం ప్రయోజనాన్ని పొంది ఉన్నా ఆ శిష్యులు ఆయన అవశేషాల విషయంలో వికృతంగా ఘర్షణ పడకుండా మామూలు మనుషుల్లాగా ప్రవర్తించి ఉండేవాళ్లు. బతికున్న రోజుల్లో తన కర్తవ్యాన్ని చెయ్యని, చెయ్యలేని వ్యక్తి బుద్ధుడు. కొందరు భ్రష్టులు తయారవడం తప్పితే బుద్ధుడివల్ల దేశానికి, సమాజానికి ఒరిగిందేమీ లేదు. బుద్ధుణ్ణి అనసరించి కొందరు దేశ దిమ్మరులై, భ్రష్టులై అసాంఘీక శక్తులై మట్టికి వ్యతిరేకంగా ప్రవర్తించే వారు.

బౌద్ధులు చేస్తున్న రాజ్య ద్రోహం భరించలేక పుష్యమిత్ర శుంగుడు బౌద్ధ భిక్షువుల్ని నిర్మూలించే ప్రయత్నం చేశాడు. అటు తరువాత హూన రాజులు కూడా బౌద్ధులు చేస్తున్న అసాంఘీక కార్యక్రమాల నుంచి సమాజాన్ని రక్షించుకోవడానికి బౌద్ధుల్ని, బౌద్ధ ఆరామాల్ని నిర్మూలించారు (నా క్రితం వ్యాసాల్లో అంతర్జాతీయ ఆధారాలతో ఈ విషయంగా వివరణ ఇచ్చాను). అశోకుడు బుద్ధ ఉపాసకుడయ్యాకే కళింగ యుద్ధం చేశాడు.

ఈ దేశంలో మొట్ట మొదటి మతోన్మాద నరమేధం చేసినవాడు బుద్ధ ఉపాసకుడైన అశోకుడే. (నా క్రితం వ్యాసాల్లో అంతర్జాతీయ ఆధారాలతో వివరణ ఇచ్చాను). అశోకుడు రాజుగా ఉన్న కాలంలో కేవలం 41 సంవత్సరాలే బుద్ధుడికి (అప్పటికి బౌద్ధం లేదు) కాస్తంత పరిగణన ఉండేది. అశోకుడు కాలంలో ప్రజా బాహుళ్యంలో బుద్ధుడికి పరిగణించతగ్గ స్థానం లేదు. బుద్ధుడు కాలం నుంచీ ఇప్పటిదాకా మనదేశంలో మహావీరుడికి, జైనానికి ఉన్నంత ప్రజాదరణ బుద్ధుడికీ, బౌద్ధానికీ ఏనాడూ లేనేలేదు.

బుద్ధుడి చుట్టూ బౌద్ధం అన్న వికృతమైన చీకటి అలముకుంది. బౌద్ధులు మన దేశంలో తొలి నుంచీ దేశ, కుటుంబ, సమాజ వ్యతిరేకులు, విరోధులుగానే ఉన్నారు. అసజహమైన ప్రకృతికి, ప్రవృత్తికి బౌద్ధం ఆలవాలం అయిపోయింది. కాలక్రమేణా పలువురు నీచులు, దుష్టులు బౌద్ధ, బుద్ధ వక్రీకరణలతో, అసత్యాలతో మన సమాజంపై దాడి చేస్తూ వస్తున్నారు.

బౌద్ధం వ్యాప్తిలో ఉన్న ఏ దేశమూ చెప్పుకో తగ్గ స్థితిలో లేదు ( ఈ విషయంపై సరైన వివరాలతో నా క్రితం వ్యాసాల్లో సాధికారికంగా తెలియజేశాను)

గత కొన్నేళ్లుగా భారతదేశ సామాజిక నిర్మాణంపై వేటు వెయ్యడానికి కొన్ని దుష్టశక్తులకు బుద్ధుడు, బౌద్ధం ఆయుధాలు అయ్యాయి.

బుద్ధుడు చెప్పిన మంచి వైదికానికి కొత్త కాదుబీ వైదికంలో లేనిది కాదు. బుద్ధుడు చేసిన మంచి అంటూ లేదు. బుద్ధుడు చెప్పిన మంచివల్ల మన సమాజానికి జరిగిన ప్రయోజనం అంటూ లేదు. బుద్ధుడు కేంద్రంగా మన దేశానికి ఎంతో అనర్థం జరిగింది, జరుగుతోంది. బుద్ధుడు, బౌద్ధం అంటూ కొన్ని దుష్ట శక్తులు లోపాయకారీ కారణాలతో దేశ వ్యతిరేక, సామాజిక సామరస్య వ్యతిరేక, హైందవ వ్యతిరేక ప్రయత్నాలు, పన్నాగాలు చేస్తున్నాయి.

బుద్ధుడివల్ల మనం, మన సమాజం, మన దేశం పొందబోయే ప్రయోజనం ఏమీ లేదు. బుద్ధుడివల్ల మనకు, మన సమాజానికి, మన దేశానికి ఏ మేలు జరగలేదుబీ జరగదు. బుద్ధుడు మనకు ఎంత మాత్రమూ అవసరం లేదు. బుద్ధుడి ప్రతిమలు, బుద్ధుడి పేరుతో





జరుగుతున్న వక్రీకరణలు, హాని మనకు వద్దుబీ వద్దొద్దు.

సాయిబాబా పూర్తిగా అవైదికం లేదా అహైందవం. శతాబ్ది క్రితం వరకూ మన సంప్రదాయంలో, పూజ, ఆరాధనా విధానాల్లో, ఉపాసనలో ఈ సాయిబాబా లేదు. అర్థాంతరంగా, అర్థరహితంగా, అనర్థదాయకంగా మనలో కలిసిన ధర్మ కల్మషం సాయిబాబా. సాయిబాబా, ఓం సాయి, ఓం సాయిరాం వంటివి వైదికానికి జరుగుతున్న మహా అపచారం. సాయిబాబా అవైదికం, అపౌరాణికం, అధార్మికం (నా క్రితం వ్యాసాల్లో సాధికారికంగా వివరణలు ఇచ్చాను) అన్న ఆలోచనన, 'చదువు' మనకు తప్పకుండా రావాలి.

మూలం తెలియని ముస్లీమ్ వ్యక్తికి, మనకు తెలియవస్తున్న రూపంలో ఎక్కడా వైదికత్వం, భారతీయ సంప్రదాయం లేని ఒక వ్యక్తికి వైదిక పద్ధతులను ఆపాదించి అశాస్త్రీయంగా, అసాంప్రదాయికంగా, అధార్మికంగా సాయిబాబా పూజలు, సాయిబాబా అష్టోత్తరాలు, సాయిబాబా గాయత్రీ, సాయిబాబా యంత్రం వంటి వాటితో వైదిక ద్రోహం చెయ్యడం భయంకరమైన పరిణామం. సాయిబాబాకు వైదికానికీ, సాయిబాబాకు సనాతనానికీ ఏ సంబంధమూ లేదు.

(నా క్రితం వ్యాసాల్లో సాధికారికంగా వివరణలు ఇచ్చాను) వ్యక్తిగానూ, వ్యక్తిత్వం పరంగానూ సాయిబాబా ఏ మనిషికీ, ఏ విధంగానూ ఆదర్శమూ, అవసరమూ కాదు. సాయిబాబా మనలో కొందరికి పట్టిన పిచ్చి, అజ్ఞానం, అమాయకత్వం. సాయిబాబా మానసిక రోగమూ, ఉన్మాదమూ అయి మన హిందూత్వానికి పెద్ద దెబ్బగా తగిలే ప్రమాదమూ, మనోభావం అన్న స్థితిని దాటి సాయిబాబా హైందవానికి పెను కీడుగా పరిణమించే అపాయమూ జరగకూడదు.

మన చుట్టూ రకరకాలుగా ఉన్న బుద్ధుడు, సాయిబాబా ప్రతిమలు మన గౌరవాన్ని చాటేవి, నిలిపేవి కావు. బుద్ధుడు, సాయిబాబా ప్రతిమలు మనకు జరిగిన మేలునో, మన ఘనతనో తెలియజేసేవి కావు. బుద్ధుడు, సాయిబాబా ప్రతిమలు మన భారతీయతా ఔన్నత్యానికి, హైందవ లేదా సనాతనత్వ ప్రాముఖ్యతకు ప్రతీకలు కావు.

ఆదిశంకరాచార్య, స్వామి వివేకానంద భారతీయతా మూర్తులు, వైదిక శక్తులు. ఆదిశంకరాచార్య మన భారతీయతను, వైదికతను నిలబెట్టి మనకు ఘనతను చేకూర్చారు. ఆదిశంకరుల పనితీరు, దూసుకుపోయే నైజం, క్రియాశీలకత్వం, ఫలితాల్ని సాధించగలిగే నేర్పు, ఉద్యమస్ఫూర్తి, నిర్మాణాత్మకత, మేధ మనకు ఆచరణాత్మక ఆదర్శం కావాలి.

వివేకానందులవల్లే ఒకదశలో నిద్రాణమైపోయిన భారతీయతా భావం ప్రజ్వరిల్లి మన దేశానికి రాజకీయ, సామాజిక స్వాతంత్ర్యం వచ్చింది అన్న సత్యం మతి స్థిమితం, సరైన ఆలోచన ఉన్నవాళ్లకు బాగా తెలుసు. వివేకానందులు తన ఆధ్యాత్మిక సాక్షాత్కారాన్ని కూడా దేశం కోసం, వైదికత కోసం, సనాతనత్వం కోసం త్యాగం చేసిన మహోన్నతమైన త్యాగి. (నా క్రితం వ్యాసాల్లో సాధికారికంగా వివరణలు ఇచ్చాను) అంతటి త్యాగశీలి ఆధ్యాత్మిక వ్యక్తులలో మరొకరు లేరు. ప్రపంచాన్ని సనాతనం వైపు తిప్పిన మహనీయుడు వివేకానంద స్వామి.

ఇవాళ మన సమాజంలో బుద్ధుడు, సాయిబాబా, మాత్రమే కాదు, వాళ్ల ప్రతిమలు కూడా fashion symbols అయిపోయిన దుస్థితి పెద్దగా కనిపిస్తోంది. మనకు కావాల్సింది పనికిమాలిన, ప్రయోజనం లేని, ఆదర్శనీయం కాని %ఝుంఫ్త్రఅశీఅ ఎఎ- ఎశీశ్రీం% కాదు. మనలో ఉండాల్సింది %ఞుఝంంఅశీఅ ఎఎ- ఎశీశ్రీం ఖఅఎ ఞుఝంంఅశీఅ అఎశీఅం%. మనకు భారతీయత, సనాతనత్వం కావాలిబీ మనలో భారతీయత, సనాతనత్వం ఉండాలి.

అప్రయోజకత్వానికి, అపజయానికి చిహ్నం బుద్ధుడు. తప్పుడుతనానికి, అనర్థానికి చిహ్నం సాయిబాబా. ఈ చిహ్నాలు మనకెందుకు? మనకు ఈ చిహ్నాలు వద్దుబీ వద్దొద్దు. కార్యదక్షతకు, విజయాలకు చిహ్నం ఆదిశంకరాచార్య. సత్ఫలితాలకు, సత్ప్రభావాలకు చిహ్నం వివేకానంద స్వామి. ఇదిగో ఈ చిహ్నాలే మనకు కావాలి. మనకు ఓటమి కాదు విజయం కావాలిబీ మనకు అమంగళం కాదు మంగళం కావాలి.

ఆదిశంకరాచార్య, వివేకానంద ఈ ఇద్దరూ శిష్ట శక్తులు, విశిష్ట శక్తులు. మన ఇళ్లల్లో, మన కార్యాలయాల్లో, మన ఉద్యానవనాల్లో, మన వ్యాపార స్థలాల్లో ఉండాల్సినవి బుద్ధుడు, సాయిబాబా ప్రతిమలు కాదు. మన ఇళ్లల్లో, మన కార్యాలయాల్లో, మన ఉద్యానవనాల్లో, మన వ్యాపార స్థలాల్లో తప్పకుండా ఉండాల్సినవి ఆదిశంకరాచార్య, వివేకానందుల ప్రతిమలు, రూపాలు. మనం పంచుకోవాల్సింది బుద్ధుడు, సాయిబాబా ప్రతిమలు కాదు, ఆదిశంకరాచార్య, వివేకానందుల ప్రతిమలు. మనం మన చుట్టూనూ, మనలోనూ ఆదిశంకరాచార్య, వివేకానందుల ప్రతిమల్ని, బోధల్ని, ఆచరణల్ని పెంచుకోవాలి.

మూర్ఖత్వానికి, అజ్ఞానికి, చెడ్డతనానికి, కుట్రలకు, భ్రష్టత్వానికి, దాడులకు మనం బలైపోకూడదు. మనం భారతీయులం. మనం మనకు దక్కాలి. మన, మన దేశ, మన సమాజ హితైషులైన, మనకు మేలు చేసిన ఆదిశంకరాచార్యను, వివేకానంద స్వామిని మన గురువులుగా మనం గుర్తించాలి. మనం మరాలిబీ బుద్ధుడు నుంచి, సాయిబాబా నుంచి మనం బయటపడాలిబీ మనం పరిణతి చెందాలి.

మనం ఇకనైనా అసత్ నుంచి సత్‌లోకి వెళదాంబీ మనం ఇకనైనా తమస్సు (చీకటి) నుంచి జ్యోతిలోకి వెళదాంబీ మనం ఇకనైనా మృత్యువులాంటి నైజాన్ని విడిచి అమృతత్వంలాంటి బుద్ధి లేదా విజ్ఞతలోకి వెళదాం. మనల్ని మనం సరి చూసుకుందాంబీ

మనల్ని మనం సరి చేసుకుందాంబీ ఆదిశంకరాచార్యను, వివేకానంద స్వామిని ఆకళింపు చేసుకుని ఆవాహన చేసుకుందాం.

- రోచిష్మాన్

జనం గుండె చప్పుడు

# మహానాడు

7

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 30, సెప్టెంబర్ 2024 ||


## ఉద్యమాల్లో ఏచూరిది
# చెరగని ముద్ర

◆ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట, మహానాడు:** పట్టణంలోని భారత కమ్యూనిస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని పార్టీల నాయకులను రాజకీయాలకు అతీతంగా స్నేహపూర్వకంగా పలకరించే ఏచూరి లాంటి నాయకుడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. భారతీయ కమ్యూనిస్టు ఉద్యమాల్లో ఏచూరిది చెరగని ముద్రయని కొనియాడారు. ఎంఎల్సీ కెఎస్ లక్ష్మణరావు, పలువురు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.



## దసరా పండుగకు ముందు
# రారెత్తిస్తున్న ధరలు!

**విజయవాడ, మహానాడు:** నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యుడు భగ్గుమంటున్నాడు. కూరగాయల ధరలు, పప్పులు, నూనెలు, బియ్యం ఇలా ఒక్కటేమిటీ దేనిని పట్టుకున్నా షాక్ కొట్టేలా ఉంది పరిస్థితి. పిల్లల చదువులు, ఇంట్లో నిత్యావసర సరుకులు, ఇంటి కిరాయిలు ఇతర ఖర్చులకు అరకొర సంపాదించే సామాన్యుడి జీతం నెల తిరిగేసరికి ఆవిరైపోతోంది. ఇక దినసరి కూలీ సంగతి సరేసరి. నిత్యావసర సరుకులు పెరుగుదల పై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇష్టారీతిగా సరుకుల ధరలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా సామాన్యుడు పెరిగిన ధరలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు.

కొంతకాలంగా పెరిగిన ధరలు, ఇతర వ్యయాలతో కుటుంబ బడ్జెట్ తలకిందులైంది. ఇంటి కిరాయిలు, పాలు, చక్కెర, పప్పులు, బియ్యం, కూరగాయలు, ఇలా ఒక్కటేమిటి అన్ని రకాల నిత్యావసర ధరలు భగ్గుమంటున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యుల నోట మాట రావడం లేదు. ప్రస్తుతం లీటరు నూనె ప్యాకెట్‌పై ఏకంగా రూ.20 నుంచి రూ. 45కు పెరిగింది. బియ్యం ధరలు క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.500 పెరిగాయి. ఇక పప్పుల ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. అందులో భాగంగా కందిపప్పు కేజీ రూ.150 నుంచి రూ.175, పెసరపప్పు కేజీ రూ.135 నుంచి రూ.150, మినపప్పు రూ.135 కి చేరింది. అల్లం కిలో రూ.100 నుంచి రూ.150 వరకు ఉంది. వెల్లుల్లి కిలో రూ.300 నుంచి రూ.360, ఎండు మిర్చి రూ.200గా ఉంది. ఇక ఉల్లి ధరలు అయితే రూ.60 నుంచి కిందకు దిగడం లేదు. అటూ కూరగాయల ధరలు కూడా అంతే ఉన్నాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.



## ప్రభుత్వంపై విశ్వాసం ఉండడంతోనే
# వరద బాధితులకు భారీగా విరాళాలు

**గుంటూరు, మహానాడు:** వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి 425 కోట్లు విరాళాలుగా అందించడం ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి, దాతల మానవత్వానికి ప్రతీక అని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మానవత ప్రధాన సలహా దారుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గుంటూరులోని మానవత కార్యాలయం నుండి మానవత సంస్థ ఆధ్వర్యంలో లక్ష రూపాయల విలువచేసే వంట సామగ్రిని రాయపూడి లంక గ్రామ వరద బాధితులకు అందించే వాహనాన్ని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, మానవత సంస్థ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావులు జెండా ఊపి ప్రారంభించారు.

సందర్భంగా వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ వరదల సందర్భంగా పంటలు కోల్పోయిన కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 602 కోట్లు రూపాయలు 4 లక్షల మంది వరద బాధితుల ఖాతాలలో జమ చేసిందని గుర్తుచేశారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 115 శాఖల ద్వారా 70 వేల మంది సభ్యులు 15 లక్షల రూపాయల విరాళాలను సేకరించి వరద బాధితులకు బహుముఖ సేవలనదించడం అభినందనీయమన్నారు.

వరదల సందర్భంగా నష్టపోయిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఐదు లక్షల రూపాయల విలువ చేసే నోట్ పుస్తకాలను అందిస్తామని రమేష్ ప్రకటించారు. మానవత ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ వరదల సందర్భంగా మూగజీవాలకు గ్రాసం అందించామని, బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని తెలిపారు. మానవత కార్యదర్శి కె. సతీష్ ప్రసంగిస్తూ వంట సామగ్రిని దానం చేసిన పలు కుటుంబాల గృహిణులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మానవత నిర్వాహకులు రామినేని సత్యనారాయణ, చావా శివాజీ, ఉప్పల సాంబశివరావు, బి.ఎన్. మిత్ర, ఎన్.సాంబశివరావు, టి. ధనుంజయ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

## ధర్మవరం కూటమిలో
# విబేధాల్లేవ్!

◆ ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరాం స్పష్టం



**ధర్మవరం, మహానాడు:** కూటమి ధర్మవరం నేతల్లో ఎటువంటి విబేధాలు లేవని, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరాం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో ఏమన్నారంటే... గతంలో మున్సిపల్ కమిషనర్ నుంచి ఇబ్బందులు పడ్డాం. వైసీపీ హయాంలో జరిగిన అంశాలకు మల్లికార్జునతో సంబంధం ఉంది. ఈ విషయాన్ని మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లాం. గతంలో జరిగిన అన్ని అంశాలను పరిశీలిస్తామని సత్యకుమార్ చెప్పారు. కార్యకర్తలకు, నాయకులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు.

మా మూడు పార్టీలు కలిసే ఉన్నాం. ఎన్నికల ముందు ఎలా ఉన్నామో.. ఇప్పుడు అలానే ఉన్నాం. మొదటి ఆరు నెలలు చిన్న చిన్న సంఘటలు ఉంటాయి. అధికారులు, నాయకులు అంతా సెట్ అయ్యాక పనులు జరుగుతాయి. ఇప్పటికే సత్యకుమార్ దృష్టికి అన్ని అంశాలు తీసుకెళ్లాం. సత్యకుమార్ కచ్చితంగా ధర్మవరానికి ప్లస్ అవుతారు. గతంలో భూకబ్జాలు, అనేక అక్రమాలు ఉన్నాయి. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధే మాకు ముఖ్యం. ఇక్కడ చాలా మందికి జీవనోపాధి కల్పించాల్సిన అవసరం ఉంది. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.

# చేనేత వస్త్రాలపై నారా భువనేశ్వరి పిలుపు అభినందనీయం

◆ సీఎం భార్యకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సవిత

**అమరావతి, మహానాడు:** చేనేత కార్మికులకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబు భార్య నారా భువనేశ్వరికి రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పండగల నేపథ్యంలో చేనేత వస్త్రాలు ధరించాలని, నేతన్న కళాకారులకు అండగా నిలవాలని నారా భువనేశ్వరి పిలుపునివ్వడంపై మంత్రి హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. నిజం గెలవాలి పర్యటన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికుల కష్టాలను నారా భువనేశ్వరి స్వయంగా చూశారన్నారు. యాసిడ్, బ్లీచింగ్ మధ్య నిల్చొని ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా రేయింబవళ్లు ప్రజల కోసం వస్త్రాలు రూపొందిస్తున్న చేనేతలకు అండగా నిలవాలని, రాబోయే దసరా, దీపావళి పండలకు చేనేత వస్త్రాలు కొనుగోలు చేద్దామని ఆమె పిలుపునివ్వడం సంతోషదగ్గ విషయమన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోడానికి సీఎం చంద్రబాబు ఇప్పటికే కార్యాచరణ చేపట్టారన్నారు. నేతన్నల అభివృద్ధికి 2014-19లో



అమలు చేసిన పథకాలన్నింటినీ మరోసారి అమలు చేయనున్నామని మంత్రి వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన చేనేత, జౌళి శాఖ సమీక్షలోనూ సీఎం చంద్రబాబునాయుడు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. చేనేతలకు 365 రోజులూ పని కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ప్రస్తుతం ఉన్న ట్రెండ్ కు అనుగుణంగా దుస్తుల తయారీలో నేతన్నలకు శిక్షణ ఇవ్వడంతో పాటు మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పించనున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు నిర్వహించడం, ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల విక్రయాలకు అవకాశం కల్పించడంపై తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భువనమ్మ పిలుపు మేరకు ప్రజలు స్పందించి, చేనేత వస్త్రాలను వారానికి ఒకసారైనా ధరించాలని మంత్రి సవిత ఆ ప్రకటనలో కోరారు.



## శ్రీవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్

**తిరుమల, మహానాడు:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన జస్టిస్ టీటీడీ ఈవో శ్యామల రావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో చీఫ్ జస్టిస్‌కు వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం టీటీడీ ఈవో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్వో శ్రీధర్, డెప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద రోగులకు
# ప్రభుత్వం అండ

**- ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు, మహానాడు:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో హిమోఫోలియా కేంద్రాన్ని ఆదివారం స్థానిక శాసన సభ్యుడు మహమ్మద్ నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి పేద రోగులకు ప్రభుత్వం అండగా



నిలుస్తోందని చెప్పారు. హిమోఫోలియా కేంద్రాన్ని అందుబాటులో తీసుకుని రావడం వల్ల వ్యాధి గ్రస్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 1100 మంది వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారాందరికి సంపూర్ణ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఆయన చెప్పారు. సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రక్త శ్రావంతో బాధ వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, డీఎంఈ నరసింహం, కలెక్టర్ నాగలక్ష్మిల సహకారంతో ఈ సెంటర్ ను ప్రారంభించామని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో హిమోఫిలియా సొసైటీ కార్యదర్శి డాక్టర్ మాగంటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





# అట్టహాసంగా ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం

- జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- తెలంగాణలో తొలిసారిగా అందుబాటులోకి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు

**తెలంగాణ, మహానాడు:** కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. కరీంనగర్-హైదరాబాద్ (జేబీఎస్) మార్గంలో తిరిగే 35 బస్సులను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, కరీంనగర్ మేయర్ సునిల్ రావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆయన కొత్త బస్సులో ప్రయాణించారు. బస్సులోనే కరీంనగర్-2 డిపోకు చేరుకొని అక్కడ ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ ను పరిశీలించారు.

అంతకుముందు ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను కరీంనగర్ కు కేటాయించినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం 35 బస్సులు అందుబాటులోకి వచ్చాయని, త్వరలోనే మరో 39 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందని తెలిపారు. కరీంనగర్ తో పాటు నిజామాబాద్ కు 67, వరంగల్ 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబాద్ కు 74 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు. కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తోందన్నారు.

మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు విపరీతంగా డిమాండ్ పెరిగిందని అన్నారు. రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్స్ ద్వారా కొత్త బస్సుల కొనుగోలుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేస్తోందని చెప్పారు. కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రకియ కొనసాగుతోందని తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. 2013 బాండ్లకు సంబంధించిన డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లించిందని, మిగిలిన బకాయిలను దసరాలోగా మిగతా ఉద్యోగుల ఖాతాలో జమచేస్తామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తోందని స్పష్టం చేశారు.

టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకువస్తోన్న ఈ బస్సులు.. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగిస్తాయని అన్నారు. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి జిల్లాల్లో 500 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. రాబోయే కాలంలో హైదరాబాద్ తో సహా అన్ని జిల్లాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా యాజమాన్యం కసరత్తు చేస్తోందని చెప్పారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులు నాన్ స్టాప్‌గా నడుస్తాయని, తక్కువ సమయంలోనే కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు చేరుకోవచ్చని అన్నారు. ఈ బస్సులను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన జేబీఎం సంస్థను ఈ సందర్భంగా అభినందించారు.

మహాలక్ష్మి పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. 300 రోజుల్లో మహిళలకు 92 కోట్ల జీరో టికెట్లను సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3, 123 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. కరీంనగర్ రీజియన్ పరిధిలో 2.55 కోట్ల మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుని.. రూ.100 కోట్ల వరకు ఆదా చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ఆర్టీసీ ఉద్యోగులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని, నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ ముని శేఖర్, సీఎంఈ వెంకన్న, కరీంనగర్ ఆర్ఎం సుచరిత, జేబీఎం ప్రతినిధి చందన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.

### ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రత్యేకతలివే!

12 మీటర్ల పొడవు గల ఈ ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు హైటెక్ హంగులతో అందుబాటులోకి వస్తున్నాయి. ఈ బస్సుల్లో ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించారు. 41 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సుల్లో మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంది. బస్సులో లోపల 4 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉంది. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా కూడా ఉంటుంది. గమ్యస్థానాల వివరాలు కోసం బస్సులో ఎల్ఈడీ బోర్డులను ఏర్పాటు చేశారు.

అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్‌డీఎస్ఎస్)ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బస్సులకు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 300 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించవచ్చు. ఫుల్ చార్జింగ్ కు రెండున్నర గంటల సమయం పడుతుంది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం ఈ బస్సుల్లో ఉంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||సోమవారం 30, సెప్టెంబర్ 2024||




## మెగాస్టార్ చేతుల మీదుగా బ్రహ్మానందంకు ఐఫా అవార్డ్

క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో రాజ్యశ్యామల ఎంటర్టైన్మెంట్స్ & హౌస్ ఫుల్ మూవీస్ బ్యానర్ పై గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం రంగమార్తాండ. విమర్శకుల ప్రసంశలు పొందిన ఈ చిత్రంలో రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం పోటీపడి నటించారు. దర్శకుడు కృష్ణవంశీ ఈ సినిమాను తీర్చి దిద్దిన తీరు అద్భుతం. ఇళయరాజా సంగీతం, సిరివెన్నెల సీతారామశాస్త్రి సాహిత్యం ఇలా సినిమాకు ప్రతీది ఒక హైలెట్ గా నిలిచాయి. ముఖ్యంగా బ్రహ్మానందం, ప్రకాష్ రాజ్ హాస్పిటల్ ఎపిసోడ్ సినిమా చూసిన పతి ఒక్కరిని కంటతడి పెట్టించాయి. అలా చక్రపాణి, రాఘవరావు పాత్రలు కొంతకాలం ప్రేక్షకుల మనసులో చారగని ముద్ర వేసుకున్నాయి. తాజాగా దుబాయ్‌లో జరిగిన ఐఫా అవార్డ్స్ కార్యక్రమంలో లెజండరీ నటుడు బ్రహ్మానందం కు ఉత్తమ సపోర్టింగ్ కేటగిరీలో అవార్డ్ రావడం విశేషం.

ఈ అవార్డ్ ను మెగాస్టార్ చిరంజీవి చేతులమీదుగా బ్రహ్మానందం అందుకున్నారు. "ఈ అవార్డ్ రావడం తనకు సంతోషాన్ని ఇచ్చిందని, ఈ క్రెడిట్ మొత్తం డైరెక్టర్ కృష్ణవంశీకి చెందుతుందని తెలిపారు.







## చిన్నారి గుండెలకు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ భరోసా

మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. చిన్నారి గుండెలకు తన వంతు భరోసా కల్పించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా 'ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్' హైదరాబాద్ బంజారాహిల్స్ రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సాయి దుర్గ తేజ్. చిన్నారుల్లో హృదయ సంబంధ సమస్యలకు చికిత్స అందించేందుకు 'ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్' చేస్తున్న ప్రయత్నాన్ని సాయి దుర్గ తేజ్ అభినందించారు. ఈ సంస్థకు తన వంతుగా 5 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. మనమంతా కలిసి పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తును సృష్టిద్దామంటూ పిలుపునిచ్చారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. ఆయన మంచి మనసును రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు, ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రశంసించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే సాయి దుర్గతేజ్..ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలతో ఇబ్బంది పడిన తెలుగు ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా 20 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు.

## 'మా' సభ్యులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్




మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులందరికీ కూడా ఫ్రీ మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. 'మా' ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ విష్ణు మంచు, వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి ఈ హెల్త్ క్యాంప్‌ను జీవీకే హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ ఫ్రీ హెల్త్ చెకప్‌లో 'మా' సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మీడియాతో

విష్ణు మంచు మాట్లాడుతూ.. 'డా.శాస్త్రి గారికి, జీవీకే హెల్త్ హబ్‌కు థాంక్స్. 'మా' సభ్యులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి హెల్త్ క్యాంప్ ప్రారంభమైంది. వేల ఖర్చుతో కూడుకున్న ఈ హెల్త్ చెకప్‌ను ఫ్రీగా అందిస్తున్నందుకు థాంక్స్. ఇది ఇకపై ఇలా కొనసాగాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

మాదాల రవి మాట్లాడుతూ.. 'జీవీకే హెల్త్ హబ్‌తో కలిసి మాస్టర్ హెల్త్ చెకప్‌ను గ్రాండ్‌గా నిర్వహిస్తున్నాం. 'మా' అధ్యక్షుడు విష్ణు మంచు మా సభ్యుల ఆరోగ్యానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంటారు. ఇది మా ఆధ్వర్యంలో నాలుగో హెల్త్ క్యాంప్. మా సభ్యుల ఆరోగ్యం, సంక్షేమం కోసం హెల్త్ కార్డ్‌లను జారీ చేశాం. వాటిని అందరూ వినియోగించుకోవాలి. దేశంలో అత్యవసర సేవల విషయంలో జీవీకే సంస్థ చేస్తున్న కృషి అందరికీ తెలిసిందే. మా సభ్యుల కోసం ఇలా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసేందుకు సాయం చేసిన జీవీకే రెడ్డి గారికి థాంక్స్' అని అన్నారు.

## "స్వాగ్"లో మహారాణి రుక్మిణీదేవిగా రీతు వర్మ



అందం, ప్రతిభ గల అతి తక్కువ మంది తెలుగు హీరోయిన్స్ లో ఒకరు రీతు వర్మ. పెళ్లి చూపులు, టక్ జగదీశ్, వరుడు కావలెను, కనులు కనులను దోచాయంటే వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది రీతు వర్మ. ఫిలింమేకర్స్ లో ప్రామిసింగ్ యంగ్ యాక్ట్రెస్ గా పేరు సంపాదించుకుంది. తెలుగుతో పాటు తమిళంలోనూ పలు క్రేజీ ప్రాజెక్ట్స్ చేస్తోంది రీతు వర్మ. ఆమె అప్ కమింగ్ రిలీజ్ స్వాగ్ తో మరోసారి ప్రేక్షకుల్ని అలరించబోతోంది. స్వాగ్ సినిమాలో వింజామర వంశ మహారాణి రుక్మిణీ దేవి పాత్రలో రీతు వర్మ కనిపించనుంది. మహారాణి రుక్మిణీదేవి పాత్రతో ఆమె అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్వాగ్ లో రీతు వర్మ క్యారెక్టర్ హైలైట్ కానుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేసేందుకు ఇష్టపడే రీతు వర్మ..మహారాణి రుక్మిణీదేవి పాత్ర కోసం ప్రత్యేకంగా సన్నద్ధమైంది. ఆమె ఎఫర్ట్ స్క్రీన్ మీద కనిపించబోతోంది. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది.

## 'జిగ్రా'ని తెలుగులో విడుదల చేస్తున్న రానా దగ్గుబాటి

సినిమాకు భాషతో, హద్దులతో సంబంధం లేదు. అందుకు ఉదాహరణగా నిలుస్తోంది 'జిగ్రా' మూవీ. ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రంపై బాలీవుడ్‌లో మంచి అంచనాలున్నాయి. ఇప్పుడు ఈ అంచనాలు దక్షిణాదికి వ్యాపించనున్నాయి. మంచి సినిమాలకు తన వంతు ఆదరణను ఎప్పుడూ తెలియజేసే హీరో రానా దగ్గుబాటి ఈ సినిమాను తెలుగులో విడుదల చేయటానికి సిద్ధమయ్యారు. 'జిగ్రా' చిత్రాన్ని తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా రానా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా హిందీ ట్రైలర్ విడుదలై అంచనాలను పెంచిన సంగతి తెలిసిందే. కాగా జిగ్రా తెలుగు ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా... రానా దగ్గుబాటి మాట్లాడుతూ "జిగ్రా కథలో మంచి సోల్ ఉంది. భాషతో సంబంధం లేకుండా ఎవరికైనా ఇది కనెక్ట్ అవుతుంది. ఇలాంటి వైవిధ్యమైన కథతో రూపొందిన ఈ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించాలని భావించాం. అందుకనే ధర్మ ప్రొడక్షన్స్‌తో కలిసి నేను, ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్నామని గర్వంగా తెలియజేస్తున్నాం. జిగ్రా అనేది కేవలం యాక్షన్ చిత్రం మాత్రమే కాదు.. మా కుటుంబంలోని అనుబంధాలను తెలియజేసే చిత్రం. మనం ఎంతగానో ప్రేమించే వ్యక్తులను మనం ఎలా కాపాడుకోవాలో తెలియజెప్పే సినిమా. ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం భాష, సరిహద్దులతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుందనటంలో సందేహం లేదు" అన్నారు.



## 'రహస్యం ఇదం జగత్' టీజర్



కొత్తదనంతో కూడిన చిత్రాలను, వైవిధ్యమైన కథలను మన తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ఎప్పుడూ సిద్ధంగా వుంటారు. ఇక వాళ్లతో ఆసక్తిని కలిగించే సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్స్ అంటే.. అందునా మన పురాణాలు, ఇతిహాసాల గురించి ఏదైనా అంశంతో రూపొందిన చిత్రమంటే ఎంతో ఆసక్తితో చూస్తారు. సరిగ్గా అలాంటి జానర్‌లోనే రాబోతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ అండ్ మైథలాజికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందుతుంది. నవంబరు 8న చిత్రం విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన ప్రమోషన్‌ల్ కంటెంట్ డేట్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా ఈ చిత్రం టీజర్‌ను అమెరికాలోని డల్లాస్‌లో విడుదల చేశారు మేకర్స్. తొలిసారిగా ఓ తెలుగు చిత్రం అమెరికాలో టీజర్ విడుదల చేయడం ఇదే తొలిసారి. డల్లాస్‌లోని యూనివర్శిటి ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో జరిగింది. అక్కడ వున్న క్యాంపస్ మూవీ థియేటర్‌లో టీజర్ ఆవిష్కరణ జరిగింది. ఈ వేడుకలో యూనివర్శిటి స్టూడెంట్స్‌తో పాటు అమెరికాలోని సినీ ప్రేమికులు, తానా నాటా అసోసియేషన్ ప్రతినిథులతో పాటు ఇతర తెలుగు అసోసియేషన్ సభ్యులు కూడా హాజరయ్యారు. ఇప్పటి వరకు యూఎస్‌లో ఇలాంటి ఫంక్షన్ జరగడం ఇదే తొలిసారి కావడంతో భారీ ఎత్తున్న ఆడియన్స్ హాజరయ్యారు. ఇక టీజర్‌ను గమనిస్తే సైన్స్ ఫిక్షన్‌కు మైథాలాజికల్ అంశాలతో పాటు థ్రిల్లింగ్ అడ్వెంచెరస్‌ను ఇండియన్ హిస్టారికల్ అంశాలను వెలికితీసే టీమ్‌కు ఎదురైన పరిస్థితులతో ఈ చిత్రం రూపొందుతున్నట్లుగా అనిపిస్తుంది. టీజర్ చూస్తుంటే అందరిలో సినిమాపై మంచి బజ్, ఇంట్రెస్ట్ కలుగుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. తప్పకుండా ఇలాంటి విభిన్నమైన, కొత్త కాన్సెప్ట్ చిత్రాలనే నేడు ప్రేక్షకులు ఆదరిస్తున్నారు అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144